సంపుటం 12 సంచిక 348

రిజిస్టర్ నం, H 45; స్థాపితము 1925

గోలకొండపత్రిక

12-12-1959 హైదరాబాదు. ఆదివారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డిఎం.ఏ

6 పేజీలు
10 నయాపైసలు

101081

ఎకరానికి 70 బస్తాల వరి పంట

నాగల కదుమూరు రైతు కృషి

హైద్రాబాద్, డిసెం 12

1959-60 వ సంవత్సరంలో జరిగిన వరిపంట పోటీలో మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన శ్రీ రఘుపతిరెడ్డి ఎకరానికి 10,548 పౌనుల దిగుబడిని సాధించాడు. ఈయన అత్మకూరు మొదటి అంచె క్లాకులోని నాగల కదుమూరులో 2 ఎకరాల 19 గుంటలభూమిలో సేద్యంచేశారు. ఈయన పండించిన వరి హైబ్రిడ్. ఆర్. 35 రకపుది. పంచాయతీదార్లు, జిల్లా వ్యవసాయాధికారి సమక్షంలో పంట నూర్చబడింది. ఎకరానికి 10,548 పౌనులు అంటే సుమారు 70 బస్తాల ధాన్యం దిగుబడి అయింది.

వి. ఎన్. నారాయణ
గద్వాల & బొంబాయి బట్టల దుకాణం
3121, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్- (ఆ. ప్ర.)
తగ్గింపు ధరలకు లభించును
క్రిస్మస్ పండుగ
గురించి సరికొత్త డిజైనుల బట్టలు తెప్పించబడినవి.
Laxmi & Co.

రాష్ట్రాల అధికారపరిధి హెచ్చిస్తూ రాజ్యాంగాన్ని సవరించాలి

రాష్ట్ర శాసనసభలో అనధికార తీర్మానానికి అన్నివర్గాలమద్దతు

ఇలా సిఫార్సుచేసేహక్కు శాసనసభకుఉండదని రూలింగ్ ఇస్తూమంత్రి అభ్యంతరానికిస్పీకర్ నిరాకరణ

హైద్రాబాద్, డిసెంబర్ 12

కేంద్ర ప్రభుత్వం విదేశాంగ వ్యవహారాలు, రక్షణ, కమ్యూనికేషన్లు, ప్లానింగ్, ఆర్థిక వ్యవహారాలను మాత్రమే నిర్వహిస్తూ ప్రజాస్వామికాధికార వికేంద్రీకరణకై రాష్ట్రప్రభుత్వాల అధికార పరిధిని విస్తృతపరచాలని సిఫార్సు చేయాల్సిందిగా కోరుతూ రాష్ట్ర శాసనసభ స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య రాజ్యాంగాన్ని సవరించడానికి ఉద్దేశిస్తూ తెచ్చిన అనధికార తీర్మానం యీవేళ అన్నివర్గాలవారి బలాన్ని సాధించుకోగలిగింది.

రాష్ట్ర శాసన సభలో యీవేళ అనధికార తీర్మానాలు పరిశీలించబడ్డాయి. ఈతీర్మానాన్ని ఒక్క శ్రీ వందేమాతరం రామచంద్రరావు (స్వ) వ్యతిరేకించారు. బిల్లుపైచర్చ ముగియలేదు. బిల్లును సమర్థించినవారందరూ యీనాటి పరిపాలనా పరిస్థితుల్నిబట్టి చూస్తే అధికారాలన్నీ కేంద్రీకృతమై ఉన్నాయనీ రాష్ట్రాల్లో అభివృద్ధికార్యక్రమాలు వేగంగా కొనసాగడానికి యీఅధికారాల్లో కొన్ని రాష్ట్రాలకు దత్తంచేయడం అవసరమనీ అన్నారు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ అధికార వికేంద్రీకరణ సిద్ధాంతం మంచిదే అయినప్పటికీ తీర్మానంలో పేర్కొన్నమేరకు దాన్ని విస్తరించగోరడం హాస్యాస్పదంగా ఉంటుందన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తన తీర్మానంపై ప్రసంగిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డియే యీ అధికార వికేంద్రీకరణాన్ని గట్టిగా కోరి ఉన్నారనీ బహుశా యీ విషయంలో నాయకత్వం వహించినందుననే ఆయనను కాంగ్రెసు అధ్యక్షుడుగా ఆహ్వానించారేమోననీ అన్నారు. వికేంద్రీకృత ప్రభుత్వమే నిజమైన ప్రజా ప్రభుత్వమని ఆయన అన్నారు కూడా.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కమ్యూ) ఒకేపార్టీ అన్ని రాష్ట్రాల్లోనూ అధికారంలో ఉన్నప్పుడు ఫర్వాలేదుగాని వేరే పరిస్థితుల్లో అయితే వికేంద్రీకృత అధికార వ్యవస్థ లేకుంటే కష్టాలు తప్పవన్నారు. శ్రీ స్వర్ణ వేమయ్య (కమ్యూ) కేంద్ర ప్రభుత్వోద్యోగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు తగిన ప్రాతినిధ్యం లేదన్నారు.

శ్రీ వాసుదేవనాయక్ కాం, తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రస్తుత వ్యవస్థలో పనులు జరగాలంటే తీరని ఆలస్యం ఎదురౌతున్న విషయం అందరికీ అనుభవంలోనిదే నన్నారు. శ్రీనంబూరి శ్రీనివాసరావు కాం. కూడా కేంద్ర సర్వీసుల్లోను విదేశాలకు పంపే ప్రతినిధివర్గాల్లోనూ ఆంధ్రులకు సరైన ప్రాతినిధ్యం ఉండడం లేదన్నారు. శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు కాం. ఇటువంటి తీర్మానం తెచ్చినందుకు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యను అభినందించారు. ప్రస్తుత రాజ్యాంగం ప్రకారం కేంద్రానికి హెచ్చు ఆదాయ శాఖలు, రాష్ట్రానికి హెచ్చు ఖర్చు వ్యవహారాలు ఉన్నాయనీ ఎక్సయిజు, కస్టమ్స్ తదితర పన్నుల్ని రాష్ట్రాలే వసూలు చేసుకొనేట్లు అనుమతించాలనీ ఆ వసూళ్ళలో కొంతభాగం కేంద్రానికి వాటాగా ఇవ్వవచ్చుననీ ఆయన సూచించారు.

శ్రీ నాగినేని వెంకయ్య (స్వతంత్ర) ప్రాతిపదిక స్థాయిలో ఉత్సాహస్ఫూర్తులు లభించేట్లు ప్రస్తుత అధికారవ్యవస్థను పునర్మించాలన్నారు.

ఈమూరు అనధికార దినమునాడు యీచర్చ కొనసాగుతుంది.

స్పీకర్ రూలింగ్

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తీర్మానానికి ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు అభ్యంతరము చెప్పగా రాజ్యాంగాన్ని సవరించాలిందిగా కేంద్రానికి సిఫార్సుచేస్తూ తీర్మానించే హక్కు రాష్ట్రశాసనసభకుఉన్నదని స్పీకర్ రూలింగ్ ఇచ్చి అభ్యంతరాన్ని త్రోసివుచ్చారు. రాజ్యాంగము 368 నిబంధనకు ఇటువంటి తీర్మానం వ్యతిరేకమని ఆర్థికమంత్రిపేర్కొనగా ప్రతిపక్షనాయకుడు శ్రీ పి. సుందరయ్య కూడా ఆ వాదనను కాదన్నారు. తరువాత స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

మద్రాస్‌సర్వే, బౌండరీల చట్టం సవరణ

అనధికార ప్రతిపాదన త్రోసివేత

రాష్ట్ర శాసనసభలో నేడు అనధికార దినం. మద్రాసు సర్వే మరియు సరిహద్దుల చట్టానికి, శ్రీ పి. రాజగోపాల నాయుడు (స్వతంత్రి) ప్రతిపాదించిన సవరణ బిల్లును సభ ఆమోదించలేదు. ఓటింగ్‌లో దీనికి అనుకూలముగా 81 ఓట్లు, ప్రతికూలంగా 85 ఓట్లు వచ్చాయి. ఒకసభ్యుడు ఓటింగ్‌లో పాల్గొనలేదు.

ఈ బిల్లును మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు వ్యతిరేకించారు.

మూడు బిల్లుల ఉపసంహరణ

నేటి శాసనసభలో శ్రీ బి శ్రీరాంమూర్తి కాం, శ్రీ కె. ఎస్. నరసింహారావు కమ్యూ, శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య స్వ- తమ మూడు అనధికార తీర్మానాల్ని ఉపసంహరించుకొన్నారు.

మాకసెషన్ కూపన్లు
మీరు కొన్నట్లయితే
ఉత్తమమైన క్లీనింగ్‌తోబాటు అరోజే
సర్విస్ + డిస్కౌంట్
మీకు లభిస్తాయి
ఫ్యాషన్స్
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

ఉచిత సలహా

జీర్ణించిన సుఖ వ్యాధులు, అతిమూత్రము, మధుమేహము, శుక్ల నష్టము, పుంసత్వము తగ్గుట, జీర్ణ జ్వరములు, క్షయ, స్త్రీల సమస్త ఋతుసంబంధమైన వ్యాధులు, ఋతుశూలలు, కుసుమ (తెల్లబట్ట), గర్భిణీవ్యాధులు, పక్షవాతము, కుష్ఠు, ఉబ్బసము, సమస్త అజీర్ణములు, సమస్త పైత్య వ్యాధులకు ఉచితమైనసలహా నొసంగబడును. మీ యింటనుండియే చికిత్సపొందవచ్చును. కేటలాగు ఉచితము.
1960 కేలండరు కోరువారికి ఉచితముగా పంపబడును.

శ్రీ భుజంగరాజ్ వైద్యశాల,
తాళ్ళరేవు (తూర్పుగోదావరి)

రాష్ట్ర శాసనసభలో అనధికార తీర్మానానికి అన్నివర్గాలమద్దతు

ఇలా సిఫార్సుచేసేహక్కు శాసనసభకుఉండదని రూలింగ్ ఇస్తూమంత్రి అభ్యంతరానికిస్పీకర్ నిరాకరణ

హైద్రాబాద్, డిసెంబర్ 12

కేంద్ర ప్రభుత్వం విదేశాంగ వ్యవహారాలు, రక్షణ, కమ్యూనికేషన్లు, ప్లానింగ్, ఆర్థిక వ్యవహారాలను మాత్రమే నిర్వహిస్తూ ప్రజాస్వామికాధికార వికేంద్రీకరణకై రాష్ట్రప్రభుత్వాల అధికార పరిధిని విస్తృతపరచాలని సిఫార్సు చేయాల్సిందిగా కోరుతూ రాష్ట్ర శాసనసభ స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య రాజ్యాంగాన్ని సవరించడానికి ఉద్దేశిస్తూ తెచ్చిన అనధికార తీర్మానం యీవేళ అన్నివర్గాలవారి బలాన్ని సాధించుకోగలిగింది.

రాష్ట్ర శాసన సభలో యీవేళ అనధికార తీర్మానాలు పరిశీలించబడ్డాయి. ఈతీర్మానాన్ని ఒక్క శ్రీ వందేమాతరం రామచంద్రరావు (స్వ) వ్యతిరేకించారు. బిల్లుపైచర్చ ముగియలేదు. బిల్లును సమర్థించినవారందరూ యీనాటి పరిపాలనా పరిస్థితుల్నిబట్టి చూస్తే అధికారాలన్నీ కేంద్రీకృతమై ఉన్నాయనీ రాష్ట్రాల్లో అభివృద్ధికార్యక్రమాలు వేగంగా కొనసాగడానికి యీఅధికారాల్లో కొన్ని రాష్ట్రాలకు దత్తంచేయడం అవసరమనీ అన్నారు.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ అధికార వికేంద్రీకరణ సిద్ధాంతం మంచిదే అయినప్పటికీ తీర్మానంలో పేర్కొన్నమేరకు దాన్ని విస్తరించగోరడం హాస్యాస్పదంగా ఉంటుందన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తన తీర్మానంపై ప్రసంగిస్తూ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డియే యీ అధికార వికేంద్రీకరణాన్ని గట్టిగా కోరి ఉన్నారనీ బహుశా యీ విషయంలో నాయకత్వం వహించినందుననే ఆయనను కాంగ్రెసు అధ్యక్షుడుగా ఆహ్వానించారేమోననీ అన్నారు. వికేంద్రీకృత ప్రభుత్వమే నిజమైన ప్రజా ప్రభుత్వమని ఆయన అన్నారు కూడా.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కమ్యూ) ఒకేపార్టీ అన్ని రాష్ట్రాల్లోనూ అధికారంలో ఉన్నప్పుడు ఫర్వాలేదుగాని వేరే పరిస్థితుల్లో అయితే వికేంద్రీకృత అధికార వ్యవస్థ లేకుంటే కష్టాలు తప్పవన్నారు. శ్రీ స్వర్ణ వేమయ్య (కమ్యూ) కేంద్ర ప్రభుత్వోద్యోగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు తగిన ప్రాతినిధ్యం లేదన్నారు.

శ్రీ వాసుదేవనాయక్ కాం, తీర్మానాన్ని సమర్థిస్తూ ప్రస్తుత వ్యవస్థలో పనులు జరగాలంటే తీరని ఆలస్యం ఎదురౌతున్న విషయం అందరికీ అనుభవంలోనిదే నన్నారు. శ్రీనంబూరి శ్రీనివాసరావు కాం. కూడా కేంద్ర సర్వీసుల్లోను విదేశాలకు పంపే ప్రతి ఉద్యోగాలకుగాని విద్యాసంస్థలకుగాని దరఖాస్తులు పెట్టేప్పుడు కులం, మతం పేర్కొనాల్సిన నిబంధన తొలగించాలనీ అంతర్వర్ణ వివాహాలు చేసుకొన్నవారికి ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వాలనీ శ్రీ శ్రీరామ్మూర్తి తన బిల్లులోకోరారు. ప్రభుద్యోగాలకు ఎట్టి విచక్షణ ఉండరాదన్న రాజ్యాంగ నిబంధన కీబిల్లు వ్యతిరేకమౌతుందని స్పీకర్ అన్నారు. ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికూడా యీ బిల్లు నుజాగ్రత్తగా పరిశీలించాల్సి ఉంటుందన్నారు. బిల్లు ఉపసంహరణనుఆయన కోరారు.

భూకమతాల బిల్లుతోపాటు కౌలుదార్ల వ్యవహారాలను గురించిన అంశాలన్నింటితో సమగ్ర బిల్లు శాసనసభ ముందుకు రాగలదని మంత్రి శ్రీ జె.వి నరసింగరావు చెప్పడంతో శ్రీ కె.ఎన్. నరసింహారావు తానుద్దేశించినబిల్లు ఉపసంహరించుకున్నారు.

ప్రజల సౌకర్యానికి ఆరోగ్యానికై పార్కులు, ఆటస్థలాలు మున్నగునవి ప్రతిచోట ఏర్పాటు కావాలంటూ శ్రీ గోపాలకృష్ణయ్య తెచ్చిన బిల్లుపై మాట్లాడుతూమున్సిపాల్టీలతో చర్చించి అనువైన చర్యలు ప్రభుత్వం తప్పకగైకొంటుందని ఆర్థికమంత్రి పేర్కొన్నమీదట ఆబిల్లుకూడా ఉపసంహరింపబడింది.

కేరళ కాంగ్రెసు నాయకులు

వచ్చేఎన్నికలకు పోటీ చేయగల స్థానాలు

తిరువేంద్రమ్, డిసెం 12

కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు ఆర్. శంకర్ వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర శాసనసభకు కన్ననూరు ఏకసభ్య నియోజక వర్గంనుండి పోటీ చేయగలరు. కె. పి. సి. సి. మాజీ అధ్యక్షులు దామోదర మీనన్ పారూరు నుండి అతని భార్య లీలా దామోదర మీనన్ కున్నకంగలమ్‌నుండి పోటీ చేస్తారు.

ఇప్పటివరకు కేరళ పి. సి. సి. తన 75 మంది అభ్యర్థులు ఏయే స్థానములనుండి పోటీచేయగలరో వెల్లడిచేసినది. ఇది ఇంకో ఆరుస్థానాలకు ఏయే అభ్యర్థులు కాంగ్రెసు పక్షాన పోటీచేసేది వెల్లడించవలసి ఉన్నది.

యుగోస్లావ్ ఆర్థిక ప్రతినిధి వర్గం

బెల్‌గ్రేడ్‌నుండి భారత దేశానికి ప్రయాణం

లండన్, డిసెం 12

యుగోస్లావ్ విదేశాంగ వ్యవహారాల మంత్రాంగంలోని మంత్రి అగుమిలోస్‌లాలోవిక్ నాయకత్వములో ఆర్థిక ప్రతినిధి వర్గం ఒకటి బెల్‌గ్రేడ్ నుండి భారతదేశానికి బయలుదేరినది. ఇది పాకిస్తాన్ అఫ్‌గానిస్తాన్ దేశాల గూడ పర్యటించగలదు. కొన్నాళ్ళు లెబనాన్‌లోగూడ ఆగగలదు.

భారతదేశంతో 1960 లో చేసే వాణిజ్యమునుగూర్చి మాత్రమే కాక ఉభయదేశాలమధ్య దీర్ఘకాలిక ఆర్థిక ఒప్పందాన్ని చేసుకొనేవిషయంగూడా భారత ప్రభుత్వంతో ఈ ప్రతినిధివర్గం చర్చిస్తుంది.

ఇండో-పాక్ ఆర్థిక సంప్రదింపులు

ఉభయదేశాల మధ్య విభజింపబడిన రాష్ట్రాలగూర్చి

కొత్తఢిల్లీ, డిసెం 12

విభజింపబడిన అస్సాం బెంగాలు పంజాబ్ రాష్ట్రాలకు సంబంధించిన ఆర్థికాంశాలనుగూర్చి ఇండియా పాకిస్తాన్ పైనాన్స్ అధికారులు గత నాల్గురోజులనుండి సంప్రదింపుల జరుపుతున్నారు.

ఈ సంప్రదింపులు రేపు గూడా జరుగగలవని తెలుస్తున్నది.

ప్రపంచ పరిస్థితిపై ఐక్‌తో నెహ్రూ చర్చ

కాశ్మీరు సమస్య చర్చింపబడలేదట

న్యూఢిల్లీ, డిసెం 12

ప్రెసిడెంట్ ఐసెన్ హోవర్‌తో తాము ప్రపంచ విషయాల గూర్చి చర్చించామని అందు చైనా ప్రస్తావన గూడా వచ్చినదని ప్రధాని నెహ్రూ నిన్న పత్రికా విలేఖరులకు తెలిపారు. ఐక్‌తో నెహ్రూ కాశ్మీర్ సమస్యను గూర్చి చర్చింపలేదట.

శ్రీ నెహ్రూ ఐసెన్ హోవర్ చాలా చురుకుగా కనిపించారని అన్నారు. ఈ సంప్రతింపుల వలన ఇండియా- యునైటెడ్ స్టేట్సుల అభిప్రాయాలలో సాన్నిహిత్యం కాన్పించిందా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఉభయ దేశాల మధ్య ఎట్టి వివాదాంశము లేదుగదా అని అన్నారు,

భారత విదేశాంగ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి మనదేశానికి ఐక్ రాక సందర్భంగా వచ్చిన విదేశీ జర్నలిస్టులకు అశోక్ హోటల్‌లో ఇచ్చిన విందులో నెహ్రూ పాల్గొన్నారు. అందు వారు ప్రధాని నెహ్రూను ఐక్‌తో జరిపిన సంభాషణల గూర్చి ప్రశ్నించారు.

అమెరికన్ విధానములో మార్పు కాన్పిస్తున్నదా? ఇది డల్లెస్ మరణించిన తరువాత వచ్చిన మార్పా అని ఒకరు అడిగారు.

ప్రధాని నెహ్రూ అంతకు ముందు నుండే ఈ మార్పు కాన్పిస్తుందెననీ, డల్లెస్ మరణానంతరం అది ఇంకా ప్రస్ఫుటమయినదని అన్నారు.

ప్రతిపాదిత గుజరాత్ రాష్ట్రం

ఖాందేశ్ ధానా డాంగ్ జిల్లాలలోని కొన్నిప్రాంతాల చేర్పాలని అభ్యర్థన

సూరత్, డిసెం 12

ఏర్పరచబడబోయే గుజరాత్ రాష్ట్రంలో పశ్చిమ ఖాందేశ్ జిల్లాలోని నందుర్‌బార్ సబ్‌డివిజన్‌లోని ఆరు తాలూకాలను, థానా మరియు డాంగ్ జిల్లాల్లోని నవాపూర్ ఉంబేర్‌గామ్ తాలూకాలను, సూరత్‌జిల్లా పరిసర ప్రాంతాలను చేర్చాలని సూరత్‌బోరోజ్ మున్సిపాలిటీ ఏకగ్రీవంగా కోరినది.

సర్దారు ఇబ్రాహిం విడుదల

ఆజాద్ కాశ్మీరు మాజీ అధ్యక్షులు

రావల్పిండి, డిసెం 12

ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ మాజీ అధ్యక్షులు సర్దార్ మహమ్మద్ ఇబ్రాహిం నేడు జైలునుండి విడుదల చేయబడినాడు. ఈతను నవంబరు 13న అరెస్టు చేయబడి రావల్పిండి జైలులో ఉంచబడినాడు.

బియ్యంమిల్లులకు లైసెన్సులు

హైద్రాబాద్, డిసెం 12

1958 వ సం.పు బియ్యం మిల్లుల పరిశ్రమ (రెగ్యులర్) చట్టం నిబంధనలనూ కలెక్టరునుంచి లైసెన్సులను పొందే విషయంలో ప్రచురింపబడిన ప్రకటనలోని నిబంధనలనూ గమనించవలసిందిగా హైద్రాబాద్ జిల్లాలోని బియ్యం మిల్లుల యజమానులను జిల్లా కలెక్టరు ఒకప్రకటనలోకోరుతున్నారు

లోగడ ప్రకటన చేయబడినప్పటికీ చాలా మిల్లులు లైసెన్సులుపొందలేదు 1959 డిసెంబరు 20వ తేదీలోపుగా లైసెన్సులను పొందనివారిపై చట్టప్రకారం చర్య తీసుకోబడగలదని బియ్యం మిల్లుల యజమానులకందరికీ తెలియజేయడమవుతున్నది.

దరఖాస్తు ఫారములను కలెక్టరు కార్యాలయంనుంచి పొందవచ్చును,

కొల్లేరు ప్రాంత రైతుల ఇబ్బందులు

రెవెన్యూ మంత్రికి నివేదన

హైద్రాబాదు, డిసెం 12

రెవెన్యూ బకాయాల వసూలులో అధికార్లు అనుసరిస్తున్న విధానాల వల్ల కొల్లేరుప్రాంత రైతులు అనుభవిస్తున్న ఇబ్బందులు రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డికి నివేదించబడినవి. ఈ ప్రాంతరైతుల ప్రతినిధివర్గం ఎమ్. చంద్రశేఖరం, పేర్రాజులగారల నాయకత్వంలో కలసినది. గత మూడు మాసాలనుండి నిరంతరంగా వరదలు రావడం వల్ల పంటలన్నీ చెడిపోయి ఇక్కడిరైతులు రెవెన్యూ బకాయాల చెల్లించే స్థితిలో లేరు. ప్రభుత్వ ఉత్తర్వుల అనుసరించి స్థానిక అధికారులు వీని వసూలుకు తీవ్రవర్యల. తీసుకొంటూండటం వల్ల రైతుల ఇబ్బందులు పెరిగినవి.

తమిళనాడు పి. సి. సి. అధ్యక్షుడుగా శ్రీ అలగేశన్ ఎన్నిక

మద్రాసు, డిసెం 12

తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా రెండేళ్ళకొరకు మాజీ కేంద్ర రైల్వేల ఉపమంత్రి శ్రీ ఓ. వి అలగేశన్ ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక ఏకగ్రీవంగానే జరిగింది.

సంక్రాంతికి కాంగ్రెసు 65 వ మహాసభ

సికింద్రాబాదు, కర్నూలు, విజయవాడలనుండి ప్రత్యేక రైళ్లు

హైద్రాబాద్, డిసెం 12

కాంగ్రెసు 65 వ మహాసభ సందర్భంగా బెంగుళూరుకు సంక్రాంతి ఉదయం 1960 జనవరి14కుచేరుకొనేట్లుగాసికింద్రాబాద్, కర్నూలు, విజయవాడలనుండి ప్రత్యేకరైళ్ళు నడుపబడుతాయి. సికింద్రాబాదు నుండి వెళ్ళదలిచేవారు సికింద్రాబాద్ డి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అన్నం విశ్వనాథరావుకు ఫోన్ నం, 74094 డిసెంబరు 25 లోగా తెలుపాలి.

రు. 26 లక్షలతో ఫతేమైదాన్‌లోస్టేడియం

శాసనసభలో విద్యామంత్రి వెల్లడి

హైద్రాబాద్, డిసెం 12

హైద్రాబాదు నగర మధ్యంలోగల ఫతేమైదాన్‌లో రు.26 లక్షల వ్యయంతో స్టేడియం నిర్మించబడగలదని నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రి తెలిపారు.

రాష్ట్రపు ఇద్దరు ఇంజనీర్లు బొంబాయిలోని బ్రాబోర్న్ స్టేడియమ్‌ను పరిశీలించుటకు పంపబడినారని వీరు భువనేశ్వర్‌లోని స్టేడియమ్‌ను గూడ పరిశీలించి వచ్చారని ఫతేమైదాన్ స్టేడియమ్ కొరకయి ఒక బ్లూప్రింట్‌ను గూడా సిద్ధం చేశారని ఈ మంత్రి సూచించారు. ఆటగాళ్లకొరకై స్టేడియమ్ ప్రక్కన ఒక గెస్టుహౌస్ నిర్మించబడగలదు.

కొత్తముఖ్యమంత్రిగా శ్రీఅల్లూరి ఎన్నిక

తథ్యంకాగలదని ఢిల్లీవర్గాలభావన: హైద్రాబాద్‌కు నేడే ఆగమనం

న్యూఢిల్లీ, డిసెం 12

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డి స్థానే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎవరుకావాలన్నవిషయమై జరిగే సమాలోచనల్లో పాల్గొనే నిమిత్తం కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అబూరి సత్యనారాయణరాజు యీవేళ హైద్రాబాదుకు చేర్తున్నారు.

కాంగ్రెసు శాసనసభాపార్టీ 13వ తేదీ ఆదివారం సమావేశమై శ్రీ సంజీవరెడ్డి రాజీనామానుపరిశీలించనున్న విషయం పాఠకులెరిగినదే. ఈసందర్భంగానూతన ముఖ్యమంత్రినిర్ణయంకూడా జరుగగలదని తెలుస్తున్నది.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా ఎన్నికకాగలరని ఇక్కడి కాంగ్రెసు వర్గాలవారుభావిస్తున్నారు. శ్రీఅల్లూరి అభ్యర్థిత్వం ఇటుహైకమాండుకు అటు ప్రదేశ్ కాంగ్రెసు శాసనసభాపార్టీకి కూడ ఇష్టమైనదేనని తెలుస్తున్నది

"ముఖ్యమంత్రిపదవి వదులుతున్నందుకు విచారం లేదు"

కాంగ్రెసు అధ్యక్ష పదవి ముళ్ళకిరీటమేనని శ్రీ సంజీవరెడ్డి

హైద్రాబాద్, డిసెం 12

"నామాతృసంస్థఅగు కాంగ్రెసుకు అధ్యక్షుడుగా వెళుతున్నందున ముఖ్యమంత్రిపదవి వదులుకోవలసి వస్తున్నందుకు నేను విచారించడం లేదు. కాంగ్రెసు అధ్యక్షత కూడా ఒక మిత్రుడన్నట్లు ముళ్ళ కిరీటమే. అన్ని వ్యవహారాల్నీ పట్టుతప్పిపోకుండా చూసుకుంటూ సరిగా నిర్వహించాలంటే ముఖ్యమంత్రి పదవి మాత్రం ముళ్ళ కిరీటం కాదుకనుకనా? రెండూ ఒకటే కాబట్టి నా కేమీ విచారం లేదు. ఒక వంక సంతోషిస్తున్నాను. ఎవరోఒకరు కాంగ్రెసు అధ్యక్షుబాధ్యత వహించాల్సిందే. నేనెందుకు అందుకు పూనుకోరాదు అనుకున్నాను. ఈస్ఫూర్తితోనే అంగీకరించాను." అని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ప్రస్తావించారు.

మెథడిస్టుబాయ్స్ బహుళార్థసాధక హయ్యర్ సెకండరీస్కూలు సాంకేతిక విభాగానికి నేడాయన ప్రారంభోత్సవంజరిపినసందర్భంగా ఇతర రాష్ట్రాల్లో విద్యార్థులందు లోపిస్తున్న క్రమశిక్షణను పెర్కొని ఆంధ్ర ప్రదేశ్‌లో ఆ వాతావరణానికి లోనుకానందుకు సంతోషం వెల్లడించారు. సమస్యలు సజావుగా పరిష్కారం కావాలంటే ఉపాధ్యాయునికీ విద్యార్థికీ మధ్య సాన్నిహిత్యం చాల అవసరమని ఆయన అన్నారు.

బాబర్ మునిమనుమరాలు జేబున్నిసా రచనలు

సోవియట్ దేశంలో ప్రచురణ

తాష్కెంట్, డిసెం 12

భారతదేశంలో మొగల్ సామ్రాజ్య స్థాపకుడు బాబర్ చక్రవర్తి వంశీయురాలు కవయిత్రి జేబున్నిసా (1639-1702) పూర్తి రచనల సంపుటి ప్రచురణకు ఉజ్బెకిస్తాన్‌లో సన్నాహాలు జరుగుతున్నాయి.

ఐక్ యాత్రకు విశేష ప్రాధాన్యం

ప్రధాని నెహ్రూ వివరణ

కొత్తఢిల్లీ, డిసెంబర్ 12

ప్రస్తుత ప్రపంచ సంఘటనలు ఆసియా మరియు భారతదేశంలోని పరిణామాల దృష్ట్యా యు. ఎస్. అధ్యక్షులు ఐసెన్ హోవర్ ఇక్కడికి రావడం ప్రత్యేకంగా ఆహ్వానింప దగినదేకాక ప్రపంచ ప్రాధాన్యం కలదని ప్రధానినెహ్రూ నేడు పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ప్రెస్ రూమ్‌లో విదేశ మరియు స్వదేశ పత్రికా ప్రతినిధులతో ముక్తసరిగా మాట్లాడుతూ ఐసెన్ హోవర్ యొక్క ఈ యాత్ర శాంతియాత్రి కావుటదీనికి విశేష ప్రాధాన్యమున్నదని శాంతి సహకారం స్వాతంత్ర్యాలకై తాను ఈ యాత్రకు ఉపక్రమించినట్టు ఐసెన్ హోవర్ స్వయంగా చెప్పారని ప్రధానినెహ్రూ అన్నారు.

ఐక్ పర్యటన ప్రాధాన్యం యావత్ప్రపంచంలోనూ ప్రతిచోటా పరిగణించబడినదంటూ శ్రీ నెహ్రూ యీ పర్యటనపట్ల ఇప్పబడుతున్న వార్తా ప్రకటనల దృష్ట్యా విలేఖరులకు కృతజ్ఞతలు తెలిపారు,

ఐక్ పర్యటన విశేషాలను ప్రపంచానికి అందజేయడానికై న్యూఢిల్లీలో జరిగిన ఏర్పాట్లకు అభినందిస్తూ వాషింగ్టన్‌నుండి, లండన్‌నుండి అభినందన లందాయట.

ఉరాతుబె (తజికిస్తాన్) నివాసియైన ఒక వ్యాకరణ వద్దగల జేబున్నిసా రచనల వ్రాతపతుల ఆధారంగా యీ ప్రచురణ తయారవుతుంది.

జేబున్నిసా రచనలను అధ్యయనం చేసిన తఖ్తాసిన్ జలలోవ్ అనే ఉజ్బెక్ పండితుడు భారతదేశంలోనూ, యితర ప్రాచ్యదేశాలలోనూ మహాఫీ అనే పేరున వెలువడిన కవితారచనలు జేబున్నిసా వ్రాసినవనడం పొరబాటనే అభిప్రాయం వెలిబుచ్చాడు.

జేబున్నిసా కంటె ఒకశతాబ్దం పూర్వం సలీమా, ఇనూర్జాన్ బేగమ్ కవయిత్రులవంటి యితరులు కూడా మహాఫీ అనే మారుపేరుతో వ్రాశారని తఖ్తాసిన్ జలలోవ్ నిరూపించారు. (టాస్.)

ఈ విలేఖరుల గోష్ఠిలో సమాచార మంత్రి డా॥ కేస్కార్ కూడా హాజరయ్యారు.

ఐసెన్‌హోవర్ విశ్రాంతి

ఈ వేళ ఐసెన్‌హోవర్ కేవలం విశ్రాంతికై కొన్నాడు. దాదాపాయన రాష్ట్రపతిభవన్ లోని "ద్వారక" నుదాటిరాలేదు. నేడు ఆయన ఏవో తన ప్రభుత్వ కాగితాలను, రేపు పౌర సన్మాన సభలో తన ప్రసంగాన్ని సరిచూసుకొన్నాడు, రేపాయన ప్రధాని నెహ్రూతో పాటు ఆగ్రా వెళ్ళి వస్తాడు.

ఈసాయంత్రం రాష్ట్రపతి డా॥ ప్రసాద్ ఐసెన్‌హోవర్ గౌరవార్థం విందుచేశారు. దీనికి 8వేలమంది అతిథులు హాజరయ్యారు. ఇంతవైభవంగా యీమధ్య ఎన్నడూ రాజధానిలో విందులు జరుగలేదు. రాష్ట్రపతిభవన్ ఉద్యానంలో యీవిందు జరిగింది ఇరువురు ప్రెసిడెంట్లు నలుగురినీ కలుస్తూ తిరుగుతుంటే వారి రక్షకదళంకూడా వెంటనడిచింది.

అన్నిరకముల
బట్టలు
మరియు
స్టేన్‌లెస్ స్టీల్ పాత్రలు
వి.బాలయ్య అండ్ సన్స్
కాచిగూడ రోడ్. హైద్రాబాదు. ఎ.పి.
ఫోన్: 2480

నేడే చూడండి! నేడు 3 ఆటలు.
జెమినీ సర్కస్
(ప్రాచ్య దేశాలలో ఖ్యాతి గాంచినది)
గోషామహల్ స్టేడియం హైద్రాబాద్,
(ఫోన్ : 5723)



నేడు 3 ప్రదర్శనలు: 3-30, 6-30, 9-30 గం॥

ముఖ్

తాలూకా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు

పాదనగరం

శ్రీ రాందేవరెడ్డి ఇట్లు వ్రాయుచున్నారు. డాక్టర్ లుఖ్మాన్ 1959 ఏప్రిల్ 15 వ తేదీన పాదు నగరం వచ్చి 15 దినములు ఉండి సుమారు 200 మంది నేత్రరోగులను పరీక్షించి అనేకులకు కంటి అద్దములు చేసిఇవ్వగా నేను చూచితిని. అందరు తృప్తిపడిరి. నేను కూడ శ్రీ లుఖ్మాన్ గారిచే కంటి పరీక్ష చేయించితిని. వారు తమ దీరూం నుండి అద్దములు తెప్పించి ఇచ్చిరి. ఇప్పుడు నేను వాడుచున్నాను. చాల చేళక అనిపించుచున్నది. వీరి సేవ వల్ల చాల మంది లాభపడుచున్నారు. వీరి అభిప్రాయన పరిశోధన పరికరాలవల్ల వీరికి పెట్లమగుచున్నది. వీరి అనుభవ చికిత్సతో అనేకులు లాభపడగలరని ఆశిస్తున్నాను.

సం॥

10 వ సంయుక్త వారం!

సాహితి ఆర్టు ప్రొడక్షన్స్

బండరాముడు

(తెలుగు)



తా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, హేమలత, సూర్యకాంతం, రాజనాల, రమణారెడ్డి, రేలంగి,

రీగల్ - హైదరాబాదు.

రహత్ - ముషీరాబాదు.

ఆటలు:- 2-30, 6-00, 9-30 గం॥

ప్రభాత్ - నిజామాబాదు.

భారత్ - మహబూబ్‌నగర్

పూర్ణా విడుదల.

7 వ వారము

నగీనా ఫిలిమ్సు వారి

సట్టా బజార్

తా॥ మీనాకుమారి, బాల్ రాజ్ సహాని, జానీవాకర్.

దర్శకత్వం: రవీంద్రదేవ్.

సంగీతము: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ.

లిబర్టీ- హైదరాబాద్.

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30

శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

(Nima)

వికారి సం॥ మార్గశిర శు॥ చతుర్దశి పూ॥ 8. కృత్తిక రా 7-34 ఉ శే వ 7-57 వరకు (శాలివాహన శకము: 1881-9-1881) 1959 డిసెంబరు 13 ఆదివారము

వికారి సం॥ మార్గశిర శు॥ చతుర్దశి ఉ 7-43 రోహిణి రా 10-32 ప వ 1-33 మొ 3-21 వరకు తె వ 4-41 దత్తాత్రేయోత్పత్తి (శాలివాహన శకము: 23-9-1881) 1959 డిసెంబరు 14 సోమవారము

మార్గదర్శకుడు

"సాహిత్యకారుడు ఒక విధమైన ద్రష్ట అని నాభావము. అతడు మార్గదర్శకుడనియు నేను భావించుచుందును. 'శిష్టాపథ స్యగాతు విత్' అని ఋగ్వేదములో ఒక వాక్యమున్నది. మార్గము గుర్తించిన వారు, మార్గాన్వేషకులు, మార్గదర్శకులుఅని మూడు వర్గములు గ సాహిత్యకారులెల్లరు విభజింపబడుదురు."

--- వినోబా

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1959 డిసెంబరు 13

ఆదివారము

రెండు ముఖ్యశాసనాలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో యీ వారము రెండు ముఖ్యమైన బిల్లులు ఆమోదించబడినవి. ఈ రెండు శాసనాలు మిక్కిలి ఆవశ్యకమైనవి; ప్రస్తుత దేశఅవసరాల దృష్ట్యా అత్యంత ఉపయుక్తమైనవి. ఈ ఆవశ్యకతను గ్రహించి, యీ రెండు బిల్లులను ప్రవేశపెట్టిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ అభినందన పాత్రమైయున్నవి. ఈ రెండు శాసనాలలో నొకటి గ్రంథాలయ శాసనము; రెండవది పురాతన శిధిలాల రక్షణశాసనము.

ఇంతకు పూర్వము తెలంగాణ ప్రాంతమున నొక గ్రంథాలయ శాసనము, ఆంధ్ర ప్రాంతమున మరొక గ్రంథాలయ శాసనము అమలులో నుండినవి. ప్రస్తుత శాసనము వలన ఆ రెండుశాసనాలు రద్దయి ఆంధ్రప్రదేశ్ కంతటికి యీ నూతన శాసనము వర్తించగలదు. ఈ బిల్లుకు ప్రతిపక్షసభ్యులు ప్రతిపాదించిన సవరణలను చాలమట్టుకు ప్రభుత్వము అంగీకరించినది. అందుచేత యీ శాసనమును గూర్చి అత్యధికమైన యేకాభిప్రాయము కలదని చెప్పవచ్చును. విద్యాసంబంధమైన యిటువంటి శాసనాలకు సాధ్యమైనంత హెచ్చు ఆమోదము లభించుట అభిలషణీయమైన విషయము. ఈ శాసనము ప్రకారము గ్రంథాలయ "సెస్" నాలుగు నయాపైసలుగావిధించబడినది. అనగా పూర్వపు సెస్ కన్న కొంచెము తగ్గించబడినదన్నమాట. ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలలో గ్రంథాలయాలను నెలకొల్పి వానిని పోషించుట యీ శాసనము యొక్క ముఖ్యోద్దేశము. ఆ ఉద్దేశము పూర్తియగుటకు సమర్థవంతమైన చర్యలు తీసుకొనబడగలవని ఆశించుచున్నాము.

గ్రామాని కొక గ్రంథాలయము నెలకొల్పవలెనని యీ బిల్లుమీద జరిగిన చర్చసందర్భమున సభ్యులొకరు సూచిలిచియున్నారు. ఈ సూచన గమనించదగియున్నది. ముఖ్యముగా గ్రామ పంచాయతీ సంఘాలు యీ విషయమై ప్రభుత్వ ప్రోత్సాహమును సంపాదించి, తగు శ్రద్ధ తీసికొనవలసియుండును. ఈగ్రంథాలయాలు సాంఘిక విద్యా కేంద్రాలుగా కూడ ఉపయుక్తమై విజ్ఞాన ప్రచారానికి మిక్కిలి ప్రయోజనకరములుగా నుండగలవు. కావున మన పంచాయతీ సంఘాలు యీ గ్రంథాలయాల స్థాపన మరియు పోషణ విషయమై అధిక శ్రద్ధను తీసికొనుట మిక్కిలి అవసరము. గ్రంథాలయాలకు కావలసిన పత్రికలు మరియు వాఙ్మయమును నిర్ణయించుటలో గూడ తగు శ్రద్ధ వహించవలసియుండును.

ప్రాచీన శిధిలాల మరియు నిర్మాణాల రక్షణను గూర్చిన శాసనముకూడ చాల ముఖ్యమైనది. మన రాష్ట్రములో యిటువంటి శిధిలాలు చాల కలవు. ఆశిధిలాల పరిస్థితిని చూచినప్పుడు సకాలములో జాగ్రత్త వహించకుండినచో అవి అంతర్ధానము కాగల ప్రమాదము గోచరించుచున్నది. ఆర్కియాలజీశాఖ యీ పరిస్థితిని గమనించి సకాలములో వీనిరక్షణకు అవసరమైన యేర్పాటులు గావించవలెను. మన రాష్ట్రములో కొన్ని ప్రాచీన నిర్మాణాలు కేంద్ర ప్రభుత్వము తీసికొనినది. కేంద్ర ప్రభుత్వము స్వాధీనము గావించుకొనని ప్రాచీన నిర్మాణములు యింకను చాల మిగిలియున్నవి; ఈనిర్మాణాలలో చాలమట్టుకు చక్కగా పోషింపబడుటలేదు; కొలనుపాక వంటి స్థలములోనున్న ప్రాచీన దేవాలయాలు మిక్కిలి చెడ్డ స్థితిలోనున్నవి; ఇదియొక ఉదాహరణము మాత్రమే. ఇటువంటి వానిని తెలంగాణములో అనేకము మేము చూచుట తటస్థించినది. అందుచేత మన ఆర్కియాలజీశాఖ, వీనిరక్షణ విషయమై గట్టి యేర్పాటులు చేయవలసియుండును. లేకపోయినచో కొంతకాలము తరువాత యీ శిధిలాల చిహ్నములు కూడ మాయము కాగల ప్రమాదము కనుపించుచున్నది. ఈ ప్రమాదమును నివారించుటకు సకాలములో సక్రమమైన యేర్పాటులు జరుగవలెను.

ఢిల్లీ ప్రదర్శనలో అమెరికన్ మేలా

ఐక్ ప్రారంభోత్సవం

కొత్తఢిల్లీ, డిసెం 12

ఢిల్లీలో ఏర్పాటు చేయబడిన ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనలో అంతర్‌భాగమైన అమెరికా ప్రదర్శనకు యు. ఎస్. అధ్యక్షులు ఐసెన్‌హోవర్ ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ రాజేంద్ర ప్రసాద్ వెంట ఐసెన్‌హోవర్ అమెరికన్ ప్రదర్శనకు వచ్చి సన్నాయివాద్యాలుమ్రోగునుండగా రిబ్బన్‌ను కత్తిరించడంతో ఈ ప్రారంభోత్సవం జరిగినది.

రాజస్థాన్‌లో భూమి పరిమితి 30 ఎకరాలు

బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

జైపూర్, డిసెంబరు 11

ఐదుగురు లేకఅంతకు తక్కువ మంది సభ్యులున్న కుటుంబానికి 30 స్టాండర్డు ఎకరాల భూమిని పరిమితిగా నిర్ణయించే బిల్లును రాజస్థాన్ శాసన సభ నేడు ఆమోదించినది. కుటుంబ జనాభా ఐదుగురికంటె ఎక్కువ ఉంటే అదనంగా ఉన్నవారిలో ప్రతిఒక్కరికి ఐదెకరాలచొప్పున భూమి ఉండవచ్చును.

వెనుకబడిన తనం నిర్ణయానికి కులం ప్రాతిపదిక

ఇదే సరియైన పద్ధతని రాష్ట్ర ప్రభుత్వ భాషన

హైదరాబాద్, డిసెం 12

సాంఘికంగాను విద్యా విషయకంగాను వెనుకబడి ఉన్న కొన్ని తరగతుల వెనుకబడిన వారిగా వర్గీకరించడానికి వారికులాన్ని ఆధారంగా తీసుకొనడమే ప్రస్తుతం వలె సరైన విధానం కాగలదని రాష్ట్రప్రభుత్వ అభిప్రాయమై ఉన్నదని నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో విద్యామంత్రి ఎస్. బి. పి. పట్టాభి రామారావుగారు తెలిపారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ వీరు కూచిపూడి కళాక్షేత్ర అభివృద్ధికై ఆంధ్రప్రదేశ్ సాహిత్య నాటక అకాడమికి రు. 40 వేలు పెట్టుబడి వ్యయంగాను రు. 15 వేలు సాలీనా వ్యయంక్రిందను సహాయం చేయవలసినదిగా కేంద్ర నాటక అకాడమీకి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసినదని తెలిపారు.

రాష్ట్రానికి అప్పులు మంజూరయ్యాయి గ్రాంట్లక్రింద 1958-59 లో అఖిల భారత ఖాదీ మరియు గ్రామ పరిశ్రమల బోర్డు రు. 5406754 మంజూరు చేసినది. ఇందు రు. 3213339 ఖర్చు చేయబడినదని,మిగతా మొత్తం ఈ సంవత్సరానికి మార్చబడినదని చిన్న, తరహా పరిశ్రమల మంత్రి అనగాని భగవంతరావుగారు తెలిపారు.

పబ్లిక్ వర్క్స్ మంత్రి కె. వి. నరసింగరావుగారు ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ కాంట్రాక్టు పనుల ఇవ్వడంలో కార్మిక సహకార సంఘాలకే తర్జీహ్ ఇవ్వడానికి ప్రభుత్వం ఉత్తర్వు చేసినదని సూచించారు.

సహకార మంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ హార్స్లీ కొండల ప్రభుత్వం అందరి ప్రయోజనాలకై ఆరోగ్య కేంద్రంగా అభివృద్ధి చేయదలుస్తున్నదికాని ప్రభుత్వ వేసవి కేంద్రంగా కాదన్నారు.

వర్ధన్నపేట సమితి ఉపాధ్యాయ సంఘ ప్రారంభోత్సవము

వర్ధన్నపేట, డిసెం 12

వర్ధన్నపేట సమితి ఉపాధ్యాయ సంఘ ప్రారంభోత్సవము 6-12-59న శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి అధ్యక్షులు పంచాయతి సమితి వర్ధన్నపేటగారు ప్రభుత్వ పరిశీలకోన్నత పాఠశాల వర్ధన్నపేటలో జరిపిరి. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ జి. ముత్తారెడ్డి అధ్యక్ష పీఠమునలంకరించిరి.

శ్రీ బి. ఏమాన్యువల్ వర్ధన్నపేట సమితి ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు తమ స్వాగతోపన్యాసమున సమితి పాలక వర్గమునకు ఉపాధ్యాయుల సహకార మెల్లవేళలనుండునని ఉద్ఘాటించిరి. మరియు ఉపాధ్యాయుల గౌరవ ప్రతిపత్తులు సమాజమందు అభివృద్ధి పొంది సముచిత స్థానముండునట్లు చూచుటకు పాలకవర్గమునకు విన్నవించిరి. అనంతరము శ్రీ కె.లక్ష్మీనరసింహారెడ్డి సమితి అధ్యక్షులు, ఉపాధ్యాయ సంఘము వినూత్న చైతన్యముతో సక్రమ నిర్వహణతో తన శాంతియుత దివ్యప్రభల దిక్కుల వెదజల్లునను సూచనగా జ్యోతిని వెలిగించి ప్రారంభోత్సవము సలుపుచు ఉపాధ్యాయ వర్గమునకు సాధ్యమయినంతవరకు సహాయ సహకారములు ఉండునని వాగ్దానమొనరించిరి. ఈ సందర్భమున శ్రీ భీమరావు బి. డి. ఓ. మాట్లాడుచు ప్రస్తుత ప్రజాస్వామ్యాధికార వికేంద్రీకరణ గురించి బాధపడనవసరము లేదనియు యింతవరకు కొనసాగుచున్న పద్ధతియే భవిష్యత్తున పాటింపబడుననియు, వేతనములు సెలవులు, ఆదిగాగల విషయములు యథాప్రకారము నిర్వహింప బడుననిరి.

శ్రీ జి. ముత్తారెడ్డి, పల్లెపల్లెనరాజకీయ పార్టీలతో నిండిమయిన ఈయుగమున అట్టివానికి సుదూరముగానుండునట్లును తమ బాధ్యతల చిత్తశుద్ధితో నిర్వహించుటకును ఉపాధ్యాయులకు తెలియజేయుచు ఉపాధ్యాయుల ఎడ సాదర సానుభూతులుండునట్లు సమితి అధ్యక్షులు మరియు బి. డి. ఓ. గారిని కోరిరి.

పాఠశాల నిర్వహణయందు తాము జోక్యము కలిగింపు కోరాదనియు ఉపాధ్యాయు లనవసరముగా రాజకీయ రంగములకు దించరాదనియు హాజరయిన గ్రామ పంచాయతీ అధ్యక్షులను కోరుచు తమ మలిపలుకులను ముగించిరి.

సాధనామందిర్ విద్యార్థులసమ్మె

సికింద్రాబాద్, డిసెం 12

బొల్లారం సాధనామందిర్ విద్యార్థులు 130 మంది నిన్నగూడా తరగతులకు హాజరు కాలేదు. ఈ సంస్థలోని ఇద్దరు ఉపాధ్యాయుల తొలగింపుకు నిరసనగా వీరు సమ్మెజరుపుతున్నారు.

కేరళ కాంగ్రెసు ఎన్నికల ప్రణాళిక

స్థిరమైన సత్ప్రభుత్వాన్ని ఇవ్వగలందులకు హామీ

త్రివేంద్రమ్, డిసెం 12

త్వరలో కేరళ రాష్ట్రములో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ గనుక ఎన్ను కొనబడినచో స్థిరమైన సత్ప్రభుత్వాన్ని ప్రజలకు ఇవ్వగలనని కేరళ కాంగ్రెసుపార్టీ తన ఎన్నికల ప్రణాళికలో రాష్ట్ర ప్రజలకు వాగ్దానము చేసినది.

6వేల పదములతో కూడుకొన్న ఈ ఎన్నికల ప్రణాళికలో ఈ మధ్య కమ్యూనిస్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రజలు సాగించిన ఉద్యమం, ప్రదర్శించినఐక్యతనుప్రశంసించినది. ఆ ఐక్యతను పరిపోషించుటకు రాష్ట్ర కాంగ్రెసు ఇందు వాగ్దానము చేసినది. కాంగ్రెసు కేరళ రాష్ట్రంలో జరిగే ఈమధ్యకాలపు ఎన్నికలకై పి. ఎస్. సి. ముస్లింలీగ్‌లతో ఒప్పందం చేసుకొన్నది. ఈ ఏర్పాటును అనుసరించి కాంగ్రెసు 81 స్థానాలకు పి. ఎస్. సి. 33 స్థానాలకు ముస్లింలీగ్ 12 స్థానాలకు పోటీచేస్తున్నది.

కమ్యూనిస్టుపార్టీ మాతృదేశముకన్నా ఇతర దేశాలపై విశ్వాసాన్ని కలిగిఉండటము చాని నిరంకుశ విధానాలు దేశ స్వాతంత్ర్యానికి ప్రజాస్వామ్యానికి హానికరమని కమ్యూనిస్టు పార్టీని తిరిగి ఎన్నుకొనడము ప్రణాళికా బద్ధముగా మనంసాధించదలుస్తున్న అభివృద్ధికి ప్రజాస్వామ్యానికి హానికరమని ఈ ఎన్నికల ప్రణాళికలో పేర్కొనబడినది.

ఆంధ్రప్రదేశ్‌లో మొక్కజొన్న పంట

హైదరాబాద్, డిసెం 11

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1959 సెప్టెంబరు మాసాంతంవరకు సుమారు 3,90,900 ఎకరాలలో మొక్కజొన్న పైరు వేశారు. క్రిందటి సంవత్సరం ఇదే కాలంలో సుమారు 4,02,400 ఎకరాలలోనూ, గడిచిన అయిదు సంవత్సరాలలో సగటున 3,94,600 ఎకరాలలోను యీ పైరు వేయడమైనది. అంటే యీ యేడు ఈ పైరు క్రింద వున్న భూమి విస్తీర్ణం నిరుటి విస్తీర్ణం కంటె 3 శాతం, గత అయిదు సంవత్సరాల సగటు విస్తీర్ణం కంటె 1 శాతం తక్కువ అన్నమాట.

కడప, చిత్తూరు, మహబూబ్ నగరం జిల్లాలలో నిరుడు వేయబడ్డంత విస్తీర్ణంలోనే ఈ యేడు కూడా ఈ పైరు వేయబడ్డది. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, గుంటూరు, హైదరాబాదు జిల్లాలలో తక్కువ, విస్తీర్ణంలో వేయబడ్డది. మిగతా అన్ని జిల్లాలలో ఎక్కువ విస్తీర్ణంలో వేయబడ్డది. ఆంధ్రప్రాంతంలో ఇది ఎక్కువగా పండింపబడదు.

రాష్ట్రంలో కొన్ని భాగాలలో తప్పితే అంతటా మొక్కజొన్నచేల పరిస్థితి సాధారణంగా సంతృప్తికరముగా వుంది. చిత్తూరు జిల్లాలో అనావృష్టివల్ల, తూర్పు గోదావరి జిల్లాలో గోదావరి నదికివచ్చిన వరదల మూలముగా యీ పైరుకు దెబ్బతగిలింది. హైదరాబాదు జిల్లా మేడ్చల్ తాలూకాలో కొన్ని భాగాలలో పైరుకు గొంగళి పురుగు పట్టినందువల్ల కొద్దిగా నష్టం కలిగింది.

సజ్జపంట

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 13,79,000 ఎకరాలలో సజ్జపంట వేయబడ్డట్లు మొదటి అంచనా నివేదికనుబట్టి తెలుస్తున్నది. క్రిందటి సంవత్సరం ఇదేకాలంలో 13,00,100 ఎకరాలలోనూ, గడిచిన ఐదు సంవత్సరాలలో సగటున 12,54,000 ఎకరాలలోను యీ పైరు వేయబడ్డది. అంటే యీయేడు యీ పంటక్రింద వున్న భూమి విస్తీర్ణం నిరుటి విస్తీర్ణం కంటెశాతం,గడిచినఐదుసంవత్సరాల సగటువిస్తీర్ణం కంటే 10 శాతంఅధికం

రాష్ట్రంలో యీ పంట కృష్ణా, గుంటూరు, నెల్లూరు, మెదక్, వరంగల్, ఖమ్మం, కరీంనగరం జిల్లాలలో యీ ఏడాది నిరుటికంటె తక్కువ విస్తీర్ణంలోనూ, మిగతా అన్ని జిల్లాలలో ఎక్కువ విస్తీర్ణంలోనూ వేయబడ్డది.

కొన్ని ప్రాంతాలలో తప్పితే రాష్ట్రమంతటా సజ్జచేల పరిస్థితి సాధారణంగా సంతృప్తికరంగా వుంది. అనావృష్టివల్ల చిత్తూరుజిల్లాలో, తగినంతగా వర్షాలు కురవనందున కర్నూలు జిల్లాలో పైరుకు దెబ్బతగిలింది.

కృష్ణా, నెల్లూరు చిత్తూరుజిల్లాలలో కొన్ని భాగాలలో సకాలంలో వర్షాలు పడనందున విత్తనాలు వేయడాన్ని నిలుపుదలచేయవలసి వచ్చింది.

గవర్నరు సచార్ శ్రీకాకుళం జిల్లా పర్యటన

హైదరాబాద్, డిసెం 12

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీమతి సచార్, శ్రీ మతి లలితా సచార్‌తో కలిసి డిసెంబర్ 7 వ తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీకాకుళం చేరుకున్నారు. జిల్లా కలెక్టరు శ్రీ మొహమ్మద్ మొహినుల్లా, ఐ.ఎ.ఎస్. కలెక్టరు బంగళాపద్ద చేరిన స్థానిక అధికారులను గవర్నరుకు పరిచయం చేశారు. తరువాత గవర్నరు కలెక్టరుతోనూ, విజయనగరం పోలీసు సూపరింటెండెంటుతోను సంభాషణలు జరిపారు.

8 వ తేదీ ఉదయం ఆయన పత్రికా ప్రతినిధులను కలిశారు. సిమ్మట ప్రముఖ వ్యక్తులకూ, జిల్లాలోని వివిధ సంస్థల ప్రతినిధులకు ఇంటర్వ్యూ లిచ్చారు.

ఆ రోజు సాయంత్రం గవర్నరు నూతనంగా నిర్మింపబడ్డ కలక్టరు కార్యాలయంలో జిల్లా పరిషత్తు సభ్యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రజల సర్వతోముఖాభివృద్ధికై కృషిచేయాలని వారిని కోరారు. మద్యపాన నిషేధం అమలు జరగటంలో సహకరించాలని ఆయన పరిషత్తు సభ్యులకు, ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఆహారం మొదలైన ప్రజల కనీసావసరాలు తీరినట్లు చూడవలసిందిగా ఆయన ప్రజా ప్రతినిధులను కోరారు. ఒక గ్రామంనుంచి కానీ లేక ఫిర్కానుంచి కాని ఆ ప్రాంత ప్రజలు ఆహార కొరతతో బాధపడుతున్న పరిస్థితులలో మిగులు ధాన్యం బయటి ప్రదేశాలకు చేరవేయబడకుండా చూడాలని ఆయన వారికి విజ్ఞాపన చేశారు. తరతమ భేదాలు లేకుండా అందరూ ఏక కుటుంబ సభ్యులుగా సంచరించాలని కూడా గవర్నర్ ఉద్బోధించారు.

తరువాత గవర్నరు జిల్లా బాలభట విద్యాసాన్ని సందర్శించి నిమిత్తం మునిసిపల్ ఉన్నత పాఠశాల మైదానానికి వెళ్ళారు. శ్రీకాకుళం భారత్ స్కౌట్స్ గైడ్స్ కార్యదర్శి శ్రీ శ్రీనివాస రావు గవర్నరుకి, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి లలితా సచార్‌కి పూలమాలలు వేశారు. గవర్నర్ స్కౌట్ పతాకాన్ని ఎగురవేసివివిధ కార్యక్రమాలనుతిలకించారు.

ఆయన శ్రీకాకుళం జిల్లా గిర్గ్ ఆటల పోటీలకు ప్రారంభోత్సవం చేశారు. 8 వ తేదీ ఉదయం శ్రీమతి సచార్ వృత్తివిద్యల శిక్షణా కేంద్రాన్ని సందర్శించారు. శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేయబడ్డ సమావేశంలో మహిళా సంక్షేమ శాఖ అసిస్టెంటు ఆఫీసరు శిక్షణ కేంద్రాన్ని గురించిన నివేదిక చదివారు. ఈ కేంద్రం 7-2-59 వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావుచే ప్రారంభింప బడింది. ఆంధ్రప్రదేశ్‌లో ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో తెరువబడిన నాలుగు కేంద్రాలలో ఇది ఒకటి. ఈ కేంద్రంలో శిక్షణ పొందుతున్నవారి సంఖ్య 9 నుంచి 22 వరకు పెరిగింది. వీరిలో బీదవారికి ఒక్కొక్కరికి నెలకు రూ. 30 ల చొప్పున స్టయిఫండు ఇవ్వబడుతున్నది. కేంద్రంలో వసతి గృహం, గ్రంథాలయ సౌకర్యాలు కల్పింప బడినవి.

శ్రీమతి సచార్ యీ సందర్భంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయినుల, గ్రామ సేవికల అవసరం బాగా వుంది కాబట్టి విద్యాబోధన విస్తరణ రంగాలలో శిక్షణ పొందుటకు ప్రాముఖ్యం ఇవ్వవలసిందని శిక్షితులను కోరారు.

భారత వాయుపరిధి ఉల్లంఘన

నేఫా ప్రాంతంలో విదేశీ విమానంచే

షిల్లాంగ్, డిసెం 12

నేఫా డివిజన్‌లోని సుబాన్‌సిరి డివిజన్ మరియు అస్సామ్‌లోని కామరూప్ జిల్లాపైనను గుర్తుతెలియని ఒక విమానం గత వారాంతములో ఎగిరినదని తెలుస్తున్నది. ఈవిమానం చాలా ఎత్తుపై ఎగిరినదట. మన అధికారులు పంపిన రేడియో సిగ్నల్స్‌కు ప్రత్యుత్తరము ఇవ్వనిరాకరించిందట.

గ్రేట్ ఈస్టర్న్ బ్యాంకింగ్ కార్పొరేషన్

మూసివేతకు ఇండొనీషియా ప్రభుత్వ ఉత్తర్వు

జకార్తా, డిసెం 12

ఈనెల 15 నుండి విదేశీయులకైన గ్రేట్ ఈస్టర్న్ బ్యాంకింగ్ కార్పొరేషన్ ఇండొనీషియా అంతటా తన వ్యాపారాన్ని ముగించి వేయాలని ఇండొనీషియా మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్ ఉత్తర్వు జారీచేశారు.

మధ్యప్రదేశ్ ప్రభుత్వోద్యోగులసమ్మె

33 వేల మంది పాల్గొంటున్న వైనం

భోపాల్, డిసెం 12

సమ్మెల నిషేధిస్తూ ప్రభుత్వంచేసిన ఉత్తర్వును ఉల్లంఘిస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వ మూడవ తరగతి ఉద్యోగులు సమ్మెచేస్తుండబట్టి నేటికి మూడవ రోజు. రాష్ట్రంలోని వివిధ భాగాలలో ఈ సమ్మె సందర్భంగా ఇప్పటివరకు 50 మంది అరెస్టు చేయబడినారనిఇక్కడికి వార్తలు అందినవి. భోపాల్‌లో సచివాలయంలోని ఉద్యోగులలో చాలా భాగం తమ డ్యూటీకి హాజరు కాలేదు. సెక్రెటేరియెట్ ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ఉద్యోగులు లేక ఖాళీగా కాన్పిస్తున్నవి. ఉద్యోగులు కూర్చొనే సీట్లన్నీ ఖాళీగా పడి ఉన్నవి.

మధ్యప్రదేశ్‌లోని 43 జిల్లాలలో 34 జిల్లాలందు 33 వేల మంది ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారని వారి సంఘ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇతర జిల్లాలలోగూడా ఉద్యోగులు సమ్మె పిలుపు అందుకున్నారు. ఐతే అక్కడ ఎంతమంది సమ్మెలో పాల్గొంటున్నదిసంఖ్యావివరాలు తెలియలేదు.

మధ్యప్రదేశ్ విధానసభ యొక్క ఐదుగురు సోషలిస్టు సభ్యులు వారి గ్రూపు నాయకుడు వి. వైతమాస్కర్ ఒక ప్రకటనలో ప్రభుత్వం సమ్మె చేస్తున్న ఉద్యోగుల అరెస్టు చేయరాదని ఈ వరకు అరెస్టు చేసిన వారిని వదలివేసి సంఘపు న్యాయమైన డిమాండ్ల అంగీకరించాలని అపీల్ చేశారు.

తుఫాన్ తాకిడికి 15 గురు ఆఫ్రికన్ల మృతి

లోరెన్‌కోమార్క్యూస్,డిసెం 12

లోరెన్‌కోమార్క్యూస్‌కు ఉత్తరాన 1200 మైళ్ళ దూరములోగల కోస్తాలోగల మోకాంబోదా ప్రాంతానుగాంమంతుఫాను తాకిడికి గురియయి పూర్తిగా ధ్వంసమయిపోయినది. కనీసం 15 మంది ఆఫ్రికన్‌లు చనిపోయారని విశ్వసింపబడుతున్నది.

గర్భస్రావాలగూర్చి అనధికార బిల్లు

లోకసభ త్రోసివేత

కొత్తఢిల్లి, డిసెం 12

జనాభా పెరుగుదలను అరుపులోపెట్టేందుకు గాను గర్భస్రావాల చట్టసమ్మతం చేయాలని కోరే అనధికార బిల్లు నేడు లోకసభలో త్రోసివేయబడినది. తొలుత ఈ బిల్లును ప్రవేశపెట్టుటకు ఆరోగ్యమంత్రి డి.పి. కర్మార్కర్ ఆక్షేపణ తెలిపారు. సభ వీరి అభిప్రాయాన్నే బలపరచినది.

ప్రభుత్వం జరుపుతున్న కుటుంబ నియంత్రణ ప్రచారం విజయవంతమవుతున్నదని ప్రస్తుత బిల్లు దేశాన్ని కుటుంబ నియంత్రణనుండి దూరం తీసుకొనిపోగలదని శ్రీ కర్మార్కర్ అన్నారు.

జపాన్‌లో గర్భస్రావాన్ని తొలుత చట్టబద్ధం చేసినా ఈ పద్ధతి ఆరోగ్యానికి చాలా భంగకరం కావున తర్వాత ఉపసంహరింప బడినదని అన్నారు కర్మార్కర్.

లక్నో విద్యార్థుల ఊరేగింపు

విశ్వవిద్యాలయం తెరువబడాలని అభ్యర్థన

లక్నో, డిసెం 12

లక్నో విశ్వవిద్యాలయపు మూడు వేల మంది విద్యార్థులు ముఖ్యమంత్రి డా॥ సంపూర్ణానంద్ ఇంటివరకు పెద్ద ఊరేగింపునుతీసి అక్కడ సభజరిపారు. విశ్వవిద్యాలయం మూసివేయబడటాన్ని ఖండించారు.

యూనివర్సిటీ క్యాంపస్‌లోతొలుత విద్యార్థులు సమావేశమై విశ్వవిద్యాలయాన్ని తక్షణమే తెరవాలని కోరుతూ ఒక తీర్మానాన్ని చేశారు.

* బాతాఖానీ *

"మనకు స్వాతంత్ర్యము లభించి పన్నెండేండ్లు అయిందికదా, మన విద్యావిధానం ఏమాత్రమైనా మారిందా? విద్యార్థుల్ని ప్రయోజకుల్ని చెయ్యగల విద్య కాస్తయినా లభిస్తున్న దా?"అని ఓరోజుప్రొద్దున్నే నచ్చివాజమ్మప్రశ్నించాడు. ఏంబుగులు పుట్టిందో ఏమిటో—

వాజమ్మ రోజూ పత్రికలు చూస్తాడు. ఏదో ఒక అంశాన్ని అంటిపెట్టుకొని ఇక రుూడింపు ప్రారంభిస్తాడు. ఎన్నోసార్లు చెప్పాను "ఒకే మంచి విషయాల్నే గమనించడం నేర్చుకో, సంతృప్తి నెల్లడించడం నేర్చుకో"అని. వాజమ్మకు అది నచ్చదు. మంచిని గూర్చి పురాణాలు వెలుతూకూర్చుంటే బాగుపడే సమాజంగా కనిపించడం లేదట. నోటికి వచ్చినట్లు "విమర్శించి పారేస్తే" కాస్త బెదురు ఉంటుందట. నోరుగలవాడిదే రాజ్యమన్న విషయం అక్షరాలా నిజమవుతున్నదని వాజమ్మ అంటాడు.

నీకో తారకమంత్రం ఉపదేశిస్తున్నానన్నాడు వాజమ్మ. ఏమిటన్నాను. ఎక్కడైనా ఏవిషయంమీద నైనా నువ్వు అల్లరి ఆందోళనచెయ్యాలనుకుంటే వెంటనే విద్యార్థి నాయకుల్ని కలుసుకో అన్నాడు. విద్యార్థి యూనియన్లు దాదాపు అల్లర్లు-ఆందోళనల నిర్వహణ ఏజన్సీలనుకొమ్మన్నాడు.

పైగా విద్యార్థులు విద్యను గురించిగాని తమ భవిష్యత్తును గురించి మాత్రం ఆందోళన జరుపుకోరనీ యీ విషయంలో వాళ్ళు పరార్థపరులేగాని స్వార్థపరులు ఎంతకూ కాజాలరనీ వాజమ్మ చెప్పాడు. ఏ రాజకీయ పార్టీకైనా నినాదాలు- ఊరేగింపుల విభాగం విద్యార్థులే. ప్రతి రాజకీయ పక్షానికి ఒక కిసాన్ విభాగం ఎలా ఉంటున్నదో అలాగే విద్యార్థి విభాగంకూడా. వాళ్ళను వినియోగించుకోడం రాజకీయ పక్షాలవారి హక్కు, వాళ్ళచేత వినియోగించుకోబడి అదే ఏదో ఘనకార్యంగా పోజులుపెట్టి అల్లర్లు చేయడం విద్యార్థుల హక్కు. ఇలా ఉంది విద్యారంగం.

వాజమ్మ ఇంకో విశేషంకూడా చెప్పాడు. ఉపాధ్యాయ వర్గాలుకూడా తమ స్వార్థప్రయోజనాలకు కక్షల పరిష్కారానికి విద్యార్థుల్ని వినియోగించుకోడం కద్దుట. ఏదైనా పెద్దయెత్తున సాగే సభల్లో విద్యార్థులు అల్లర్లు ప్రారంభించారంటేదానివెనుక కొందరు ఉపాధ్యాయుల గుప్తహస్తం ఉండకపోదని సమాజంలో ఒక అభిప్రాయం ప్రబలుతున్నదని వాజమ్మ గమనించాడట.

పాపం అలా అనకు. ఉపాధ్యాయులు విద్యార్థులతో వేగలేక నానా "ఇది" అవుతూఉంటే-అన్నాను. కాదురా, ఈ మధ్య మహిళా కళాశాలలో జరిగిన అంతర్విశ్వవిద్యాలయం యువజనోత్సవాల ప్రాథమిక పోటీలప్పుడు విద్యార్థులు అల్లర్లు చేశారంటే కొందరు ఉపాధ్యాయుల ప్రోత్సాహమైనా లేకుండానే సంటావా? కళాశాల స్థాయిలోకి వెళ్ళిన తరువాత విద్యార్థుల్ని ఉపాధ్యాయులు- అదే లెక్చరర్లు- తమ ఇష్టానుసారం ఉపయోగించుకొనే ఘట్టాలు చాలా లభిస్తాయట. పైగా ఎం. ఏలు చదివే వాళ్లందరికీ మార్కులు రావాలంటే కచ్చితంగా లోపాయికారీగా విద్యార్థులు ఉపాధ్యాయుల వర్గాలుగా తయారుకావలిసే వస్తుందట.

ఈ ఆంతరిక రాజకీయాలు ఒకవంక విద్యార్థుల్ని ఎందుకూ పనికి రానివారుగా మారుస్తుంటే మరోవంక ఇతర రాజకీయాలు కూడా వాళ్ళను చదువుమీదికి మళ్ళించవు. ఎలా మళ్లిస్తాయి చెప్పండి?

అసలు విద్యార్థుల అల్లర్లకు ఏమైనా అర్థంగాని ప్రయోజనంకాని ఉంటుందంటారా? ఆ మధ్య నెహ్రూగారు అన్నట్లు డబ్బుందిగదా అని చదివే వాళ్ళతో కాలేజీలునిండి పోతున్నప్పుడు ఆ విద్యార్థి రంగంలోంచిరోడ్డు రోమియోలుతప్ప వివిధ వృత్తి విద్యా నిపుణులు తయారవుతారా?

మన విద్యా విధానం ఇంకాజాతీయ దృక్పథాన్ని అలవర్చుకోలేదు. కాలేజీలు విశ్వవిద్యాలయాలూ గుమాస్తాల్ని మాత్రమే తయారు చెయ్యగలవు' లెక్చరర్లను కూడగట్టుకొని లెక్చరర్లకు చెందిన వర్గాలుగా ముఠాలుగా తయారై మార్కులు సంపాదించుకొనే తత్వమే విద్యార్థులకు విశ్వవిద్యాలయాల్లో నేర్పుతున్నారంటే పాపం చాలా మంది బుజాలు తడుముకోవచ్చునని వాజమ్మఅంటే నాకూ ఆశ్చర్యం వేసింది!

ఆంధ్రాభ్యుదయోత్సవాల దగ్గర్నుంచీ విద్యార్థుల్ని ఉపాధ్యాయులు రాజకీయాల కోసం వినియోగించుకుంటూ ఉంటున్నారనిచెప్పి ఇదొక్కటే ఆంధ్రాభ్యుదయంగా కనిపిస్తున్నదని పెదిమ విరిచాడు. మైసూర్లో అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవాల్లో విద్యార్థుల అల్లర్లు కాల్పుల దాకా వచ్చిందా? ఆ మధ్య నగరంలో గురజాడ జయంతి సభలోకూడ విద్యార్థి వర్గాలు గోలచేశాయి కదా! ముఖ్యంగా ఎక్కడన్నా సాంస్కృతిక కార్యక్రమాలు (అంటే నాటకాలు సంగీతాలూ ఇతర ప్రదర్శనలూ అన్నమాట) విద్యార్థుల్ని ఇట్టే ఆకర్షిస్తాయి. సాధారణంగా ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థినులు కూడా హెచ్చుగా ఉత్సాహంగా పాల్గొంటుంటారు. కాబట్టి విద్యార్థులలో ఉండే నిష్పాచీ తత్వం రోడ్డు రోమియో తత్వాలే విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యానికి మూలకారణమవుతున్నాయని వాజమ్మ తేల్చిచెప్పాడు.

నెహ్రూ చెప్పింది అక్షరాలా నిజం. డబ్బుంది కదా అని చదవడమే కాని చదువుకోసంకాదు. ఏమీ తోచక చదివేవాళ్ళూ ఉన్నారు. అయ్యో, బాగుపడాలి, చదువుకోవాలి అనుకొనేవారికి చదువుకొనే అవకాశాలు యీ డబ్బున్న విద్యార్థులవల్ల లభించనే లభించవు. లేకపోతే యీ రోజులలో ఎం. ఏ. కు విలువ చచ్చిపోవడానికి కారణమేమిటి? మన విశ్వవిద్యాలయాల పరిస్థితినిబట్టి చూస్తే నాల్గు దినాలుపోతే పి.హెచ్.డి.లకు కూడా ఏమీ విలువ ఉండబోదనిపిస్తున్నది. పోనీ కాస్త చదువుకున్న వాళ్ళల్లో ఎల్. ఎల్. బి. లు కాని వాళ్ళు ఎందరో ఆలోచించండి. ప్రతివారూ డబ్బు ఉంటేచాలు-"గాడ్ సాదగ్" ఉంటేచాలు యీ రోజుల్లో డాక్టరైపోవచ్చు. ఇంకో విచిత్రమేమిటంటే కళాశాలలకు విరాళాలిస్తే కూడా పరీక్షలు ప్యాసయ్యే పద్ధతి మన విద్యా విస్తరణ ప్రగతిలో ఒక భాగం!

విద్యార్థికి డిగ్రీలిచ్చి వదిలింపుకొనే తత్వమే విద్యాలయాల్లో ఉంటున్నది. ఏ ఉపాధ్యాయుని వర్గానికో అంటుళ్లా అయిపోయి ప్రాపకాలద్వారా డబ్బు ద్వారా డిగ్రీలు కొనుక్కొని విజ్ఞానం ఎంత మాత్రంలేని నిష్ప్రయోజనకర వ్యక్తిగా ఒకొక్కప్పుడు సమాజానికి బాధాకరమైన వ్యక్తిగా భవిష్యత్తుకు భారంగా తయారుకావడం విద్యార్థులు నేర్చుకున్నారు!

ఈ పరిస్థితులలో-మన విద్యా విధానంలో-ఎం. ఏ. లకు బి. ఏ. లకు పి. హెచ్. డి. లకు విలువలేదు. సాంకేతిక విద్యార్థిలో (అదికూడా డబ్బుమీద ఆధారపడి లభించేదిగా తయారవుతున్నది గనుక) తగిన నైపుణ్యం ఉండడంలేదు.

మరి అయితే నేటి విద్యాలయాలు రోడ్‌రోమియోల్ని ఆ హారాల్ని తయారు చేస్తున్నాయిగాని బాధ్యత గల భవిష్యత్పౌరుల్ని నిపుణుల్ని తయారుచేయడం ఏనాడో మానేశాయనీ యీ విద్యావిధానం మూలేవరకూ విద్యాశాఖ క్రింద జరిగే ఖర్చు కేవలం అసాంఘిక శక్తుల పెంపుదల పథకపు ఖర్చుగానే ఉండడంలో సందేహం లేదనీ వాజమ్మ ఉపన్యాసం ముగించే సరికి సరిగా ఆఫీసు టైం అయింది.

మళ్ళీ యీ ఉద్రేకమంతా చల్లబడిపోయి వాజమ్మ గోచీ సవరించుకుంటూ ఆర్. టి. సి. బస్సుకోసం పరిగెత్తనే పరిగెత్తాడు!

రవీంద్రుడు: ఆధ్యాత్మిక చింతనము

ఆచార్య శ్రీ తణికెళ్ళ వీరభద్రుడు

రవీంద్రుని కవిత్వమందలి ముఖ్యాంశ మెద్దియని తెలియగోరితిమా, అది ఆధ్యాత్మిక చింతనమేయని చెప్పవచ్చును. రవీంద్రనాథుడు గొప్ప భగవద్భక్తుడు. అతని కావ్యములలో నుత్తమమైనదని ప్రసిద్ధిగాంచిన "గీతాంజలి" భక్తిరసపూరితములగు కీర్తనలతోగూడి భగవంతునికి ఘనమగు పూజాసమయమున సమర్పించు పుష్పమాలయైయున్నది. తాకూరు కవి ఆగర్భశ్రీమంతుడు, జీవితమందు మహాభోగి. సారస్వత విషయములో శృంగార రసప్రధానుడు. కాని పిన్ననాటినుండియు భగవత్సేవాపరాయణుడు. మొదటినుండియు నీరసంపదలతో తులతూగుచుండినను ఈభౌతిక ప్రపంచమున కతీతమగు లోకమేదికలదో దానియందాతని మనస్సు సదా విహరించుచుండును. తన కవిత్వమునకు మూలాధారము దైవభక్తియేయని ఇటులు సూచించబడినది:

నేను చేయు సమస్త కార్యముల యందును నీ స్వరూపమును జూపుటకే నేను కృషి చేయుచుందును. నా కృతులన్నిటికిని సత్తువ నిచ్చుట నీలోనే యున్నది కదా!

.....

నా రచనలన్నిటియందును నీ చిత్రపటమే యావిష్కరింపబడినదని మిత్రులందరును తలంతురు.

.....

కవివాక్యములనుండి ఎవరికి రుచించిన యర్థమును వారు తీయవచ్చును. కాని ఆపదముల పరమార్థము నిన్నే సూచించుచుండును సుమా!

(From the poet's words men take what meanings please them; yet their last meaning points to thee.)

ఈ గీతములందు జీవాత్మ పరమాత్మతో నైక్యముబొందుటకెట్లుతహతహపడుచున్నదో అతిసుందరమగుభావములో వర్ణింపబడినది. భక్తుని యుత్సాహమును, జగదీశ్వరుని సందర్శన భాగ్యమబ్బునా లేదాయని అప్పుడప్పుడు కలుగు సందేహములును వివరింపబడినవి. ఒక గీతమందు తన యాశయములనిట్లు మనవి చేయుచున్నాడు:

తుదకు నేను పూర్తిగా నాతని వశము కావలయునను కోరికతో అతని కెన్నడైన నాపై ప్రేమకలుగునాయని వేచియున్నాను.

ఈ భక్తునికిట్టి సమావేశముకై యెటువంటి ఆతురముకలదో చూడనగును:

"నీవు కావలెను, నీవే కావలెను" —అను మంత్రమును విరామము లేకుండ నా హృదయము పఠించును గాక! నా దృష్టిని ఇతర విషయములపైకి రాత్రింబవళ్లు చెదరగొట్టుచుండు ఇతర కోరికలన్నియు నసత్యములు. అవి రిత్తకోరికలని విశ్వసింపుము.

మరియొక ప్రార్థన నాలకింపుము: నీవే నాసర్వస్వమని చెప్పగలిగిన స్వల్పభాగము మాత్రము మిగిలి, నాకు జెందిన యావత్తును నశించునుగాక!

.....నశాశ్వత ధర్మములాడువారికిం చెలిమిటులన్ భజించుటలు పెద్దలు సెప్పుచునుందురెల్లెడన్, అని ప్రియములాడని ప్రియుడు మందలించ, విరహాగ్నికి లోనయిన గొల్ల భామలు తుదకిట్లనిరిట:

పతులన్ బిడ్డల బంధులన్ సతులకుం బాటింపుటే ధర్మ పద్ధతి యౌనంటివి దేహధారిణులకున్ ధర్మజ్ఞ చింతింపుమా పతి పుత్రాదిక నామమూర్తి వగుచున్ భావిల్లు నీయందు దత్పతి పుత్రాదిక నాంఛలన్ సలిపి సంభావించుట న్యాయమే.

రవీంద్రుని గోరాయందు హరిమోహినియను నారీమణి యొకతె కలదు. ఆమె భర్త దివంగతుడైన కొలది కాలమునకు బిడ్డలిద్దరును గూడ తల్లిని దుఃఖ సముద్రములో ముంచిపోయిరి. ధనమా పోయెను. ఈ దుర్భర పరిస్థితులలో నాయను దారిగానక, గురువును సమీపించి, తనకు మనశ్శాంతి నిప్పించుమని వేడెను. ఆయాచార్యుడామెనొక దేవళమునకు గొనిపోయి యక్కడనున్న శ్రీకృష్ణుని విగ్రహమును జూపి,

ఇతడే నీపతి, నీకుమారుడు, నీకామరిత, నీసర్వస్వము; నిత్యమును ఈ దేవుని పూజింపుచుండుము. నీ వాంఛలన్నియును ఈ దేరగలవు. శూన్యమగు నీ హృదయము (ప్రేమానురాగములతో) నిండిపోగలదు.

సూర్య కిరణము తెల్లనిది. కాని, దానినొక గాజు పుడకతో (prism) మనము చూచినచో, ఏడు రంగులు కాన్పించినట్లే, ఒక చిన్న విగ్రహము ద్వారా పలు విధములగు ఆనందములు కలుగుట ఏకత్వములో ననేకత్వమని యాహింపవచ్చును. మరియొక కథను వినుము. బాలకృష్ణుని చరిత్రలోని ఒక విచిత్ర ఘట్టమును పరికింపుము. ఒకనాడు గోపబాలురెందరో వచ్చి, వెన్నుడు మన్ను తినుచుండెనని యశోదాదేవితో జెప్పిరిట. మన్నేల వేరు పదార్థములేదేయని తల్లిప్రశ్నింప, "క్రీడామానుజ బాలకుండైన" చిన్ని పాపడు లేదని సమాధానమిచ్చుచు, నోరుదెరవ,

ఆ లలితాంగి కనుంగొనె, బాలుని ముఖమందు జలధి పర్వతవన భూగోళ శిఖితరణి శశి దిక్పాలాదికరండమైన బ్రహ్మాండంబున్, దానిం జూచి యా ముద్దరాలు ఇది కలయా వైష్ణవ మాయయాయని శంకించుచు, బాలమాత్రుడగు నీతని ముఖమందు విశ్వమెట్లు వెలసియున్నదని ఆశ్చర్యనిమగ్నురాలైనదట!

రవీంద్రుని ఆధ్యాత్మిక జీవనమందు మరియొక ముచ్చటను గానవచ్చును. ఒక పదార్థమును జూచినప్పుడు దానిలో వివిధ పదార్థములగపడినట్లు, బేలకొలది ప్రాణులను జూచుచుండునప్పుడు వీరందరును వివిధ రూపములను దాల్చిన ఒక్క శక్తియే యనియు నోచును. సామాన్యముగా భగవత్సాన్నిధ్యము నభిలషించు విరాగులు ప్రపంచ సంపర్కమున్నచో తపో భంగమగుని, అడవులలోనో, కొండ గుహలలోనో, నివసించుచుందురు. రవీంద్రునికి వారటమంచి బిలువగల జక్కి దుస్తులను ధరించి ఇతర పిల్లలతో నాడుకొనినచో నా దుస్తులు మైలపడునని యెంచు రాకుమరునివంటి వారట! తాను మాత్రము పుణ్యాత్ముడట. ఎందుకన, ఈప్రపంచమను మహోత్సవమునకుతా నాహ్వానింపబడినాడట (I had my invitation to the world's great festival) జగదీశ్వరుడుదూరంగా నాకసమునందో పర్వత శిఖరమునకో ఉన్నాడని తలంచుట తప్పు:

నిరుపేదలును, అతిదీనులును, బొత్తిగా దిక్కులేనివారును ఎవ్వరు కలరో, వారి వేషముతోనే యతడు సంచరించుచుండును.

[He walks in the clothes of the poorest, and loneliest, and lost.] దేవాలయంలో నొకమూలనునిశ్శబ్దంగా నుండుచోట కూర్చుండి జపంచేయుచుండు సన్యాసికీ భక్తుడుచేసినబోధనుచూడుము: ఓవిరాగీ,నీమంత్ర పఠనమును జపమాలను ద్రిప్పుటయును కట్టిపెట్టుము (Leave this chanting and telling of beads.) నీకు భగవద్దర్శనము కావలెనా, బయటకు బొమ్ము, ఆ పొలమును దున్నుకొనుచున్న సేద్య కానిని సమీపించుము. ఆ రాళ్లు చదునలగొట్టి బాటను సరిచేయుచున్న కూలివానిని సందర్శింపుము. ప్రాణి ఎంతయల్పమైనదైనను, అది పరమేశ్వరుని వివిధాకారములలో నొకటియని నమ్ముము. ఈ పరతత్వము నెన్నడును మరచిపోకుండ నాకు జ్ఞానమును ప్రసాదింపుమని నేను దైవమును ప్రార్థించుచుంటిని.

ఈ భావము అనగా, సకలప్రాణులందును ఒకశక్తియే జీవస్రవంతిగా ప్రవహించుచున్నదను విశ్వాసము మన యార్యావర్తమం దనాదిగా వచ్చుచున్నది. "అణువునయందు శితగిరి యంతరమందును సూక్ష్మమైన వాక్కణమునయందు వారి నిధి గర్భమునన్, జలిచిమయందు భీషణ గజరాజమందు నొక చందమునన్ వసియించు సర్వకారణముల కారణంబయిన బ్రహ్మము"నుగూర్చి కీ॥ చిలకమర్తి బోధించియున్నాడు. భగవంతుని యెడల సంపూర్ణ విశ్వాసముగల భక్తుడు అనేకత్వమందేకత్వమును గుర్తించును; ఏకత్వమందనేకత్వమునుగూడ చూడగలడు. [The one in the many and the many in the one.]

మరియొక విషయమును యోచింపనగును. మానవుడు జీవాత్మ పరమాత్మల సంధానమును వాంఛించినయెడల, ఇది ఇక్కడకాక పరలోకమందే సంప్రాప్తించునా? ఇహమందే లభించుట కవకాశమున్నదా? కామక్రోధాది కష్టసుఖములతో నిండిన జన సమూహములో కలిసి మెలసి మర్త్యలోకమందు నివసించువానికది సందర్భపడునా? ఈ విషయమై రవీంద్రుడు తనవలెనే కవియు భక్తుడునగు కబీరుని బోధనలను సమర్థించుచున్నాడు, రవీంద్రకవిచే నాంగ్లములోని కనువదింపబడి శతకమువలెనున్న కబీరుని గీతములను [One hundred poems of Kabir] పరిశీలింపుము:

ఇంటియొద్దనే నిజమగు సంధానము లభింపగలదు. ఇంటియొద్దనే జీవిత సుఖముల ననుభవింపవచ్చును. ఇల్లు విడిచి అరణ్యములలో దిరుగు టెందుకు?

ఇల్లనగా స్థిరనివాసము. ఇంటిలోనే సత్యమను పదార్థమున్నది. సత్యస్వరూపుడగు పరమేశ్వరుని జేరుటకు నీ గృహమే సహాయపడగలదు. కావున, నీవుండిన తావుననే నిలువుము. సర్వ పదార్థములును క్రమముగా నీయొద్దకే రాగలవు.....

నీటిలోనున్న చేపకు దాహముగా నున్నదని వినినపుడు నాకు నవ్వువచ్చుచుండును.

[In the home is the true union, in the home is enjoyment of life: why should I forsake my home and wander in the forest?.....

The home is the abiding place; in the home is reality; the home helps to attain Him who is real. So stay where you are and all things shall come to you in time.

I laugh when I hear that the fish in the water is thirsty.]

ఈ భావమునే పలు చోటుల రవీంద్రకవి నొక్కి వక్కాణించియున్నాడు. పరమాత్మయను ఏ మహాశక్తిని మనము వెదకుచుందుమో అది మనలోనే యున్నదని గ్రహింపలేక మార్గులమైతిమి. ఒకనాడొక బిచ్చగాడు సర్వేశ్వరునిగూర్చి యిట్లు పాడుచుండెనని మానవుడు [Man] అనుచిన్ని పొత్తమందు కవి సూచించియున్నాడు:

అతనిని నేనెక్కడ కనుగొందును? నా హృదయసీమ నధిష్ఠించియున్న పరమపురుషుని నేనెక్కడ కనుగొందును? అతనిని నేను కోల్పోయియుండిన కారణమున, క్రొత్తక్రొత్త దేశములందును, బహుదూరమునన్నున్న ప్రదేశములందును తిరుగుచుంటిని.

ఈ విషయము సాధనా యను పుస్తకమందెటు విస్తరింపబడినదో చూడుము:

బ్రహ్మపదార్థ మితర పదార్థముల వలె నుండదు. దానినిగూర్చి దూరము పోనవసరము లేదు. "ఈ స్థలమందు ఉన్నది, ఆ స్థలమందు లేదు" అని చెప్పుటకు వీలుకాదు. ఉదయభానుని కిరణములకై బజారులో బెల్లము మొదలగు వస్తువులను విక్రయించు అంగడివాని యొద్దకెవ్వరైనను బోవుదురా? కండ్లు విప్పుము. నీకు వలయునంత వెలుతురు. ఆ రీతినే, బ్రహ్మపదార్థమును జూడగోరితివా, నీ జీవాత్మను దానికర్పణము జేయుము. నీవెటు చూచినను నీకది గోచరముకాగలదు.....

వంగదేశములోని జానపదగేయము ఒకటి నాకెన్నడుమ మఱపురాదు.

ఓడ సరంగూ, ఏఱుదాటించి నన్ను ఆవలి యొడ్డునకుజేర్చుము [Ferryman, take me accross to the other shore!]. నా దేశమందలి పాటకజనమీపాటను హెచ్చుగా పాడుచుందురు. దీనికర్థమేమయియుండును? "నరుడు గమ్యస్థానమునుజేరలేదు. చేరవలెననికుతూహలపడుచున్నాడు." అయితే, మనమిప్పుడీవలి తీరమునున్నచో, ఆవలి గట్టేది? ఎంత దూరమునున్నది?

ఈ ప్రశ్నలను వేసి, రవీంద్రుడే ప్రత్యుత్తరమిచ్చుచున్నాడు:

ఆనందసాగరుడవగు పరాత్పరా, ఆ తీరమును, ఈ తీరమును ఏకమై నిజముగా నీయందే దృశ్యమగుచున్నవి. "ఈ యిల్లు నాది" అని నేను తలచినంత కాలము నాకు గమ్యస్థానము కానరాదు. "ఈ నాయిల్లు నీది, ఈ నా కృతులకు కర్తవు నీవే" అని గ్రహించిన క్షణమున మబ్బు విడిపోవును.

రెండవ విషయము:

నా యిల్లు పీడితినా, నీ యిల్లు చేరలేను. నా కార్యములను మానితినా, నీ కార్యములలో నెన్నడును పాల్గొనలేను. ఏల యన, నీవు నాయందు నివసించుచున్నావు. అలాగుననే నేను నీ యందు. నేను లేకుండ నీవును, నీవు లేకుండ నేనును, ఇది శుద్ధ శూన్యము సుమా!

మన ప్రాచీన విజ్ఞానమును గురించి సాధనా పీఠికలో రవీంద్రుడేమివ్రాసినాడో చూడనగును:

ఉపనిషద్వాక్యములును, గౌతమ బుద్ధుని హితబోధలును భౌతిక ప్రపంచమునకు పర్తించునవికావు పరతత్వమును సంబంధించియుండుటచే, అవి మితిలేని దినదినాభివృద్ధిని బొందగల పని నా యభిప్రాయము. నా జీవితమందును ఇతరులకు బోధించు బోధనలయందును అవి నాకెంతయో ఉపయోగపడుటకిదియే కారణము.

రవీంద్రుడు వాఙ్మయమునకును, లోకకల్యాణమునకును ఎట్టి సేవచేసియున్నాడో, అతని రచనలు పండితులందేమి, పామరులందేమి, ఎట్టి యాధ్యాత్మిక చింతనమును బ్రోత్సహించినవో, ఐరోపా ఖండమందలి ప్రాగ్నగరములోని [Prague] జర్మను విశ్వవిద్యాలయ సంస్కృతాధ్యాయుడును, మానవ కోటియందలి గాఢాభిమానముచేతను అద్భుతమగు పాండిత్యముచేతను [By his broad

(4 వ పేజీ చూడుడు)

దేవాలయాల పరిపాలనా విధానం మార్పు ఆవశ్యకత

శ్రీ వేంకట రామానుజాచార్యులు

దేవాలయములు భిన్న సాంప్రదాయ పరులకు వారి వారి ఆస్తికతను నిలుపుకొనగలందులకేర్పడినవి- పూర్వీకుల వలన దేవాలయములో జరుగు ఉత్సవాదులకు, భోగాదులకని అగ్రహారములు, యీనాములు, నగదు రుసుములు భక్తి పురస్సరముగానిచ్చి తగిన పోషణ జరుపుచుండిరి. యిట్లు బహుకాలము జరుగుచున్నప్పుడు అప్పటి గవర్నమెంటు ప్రత్యేకంగా యీనాములను, అగ్రహారములను విచారించుటకు కార్యాలయముల నియమించి, ఓచారణ ప్రారంభించిరి. సనదుల వివరమునుబట్టి యీనాములుగానుంచుటయో లేక కొంత భాగము యీనాం రూపములోనుంచుటయో లేక సరియగునట్టి ఆధారములు లేని వాటిని పట్టా రూపములో నుంచుటయో నిర్ణయించి, తదనుకూలముగ వశీకా (ముంతఖబు)లను జారీచేయుచుండిరి. వాటియాధారముతో దేవాలయమునకుగల ఆస్తులు నిలచినవి.

ధర్మదాతలవలన నిష్పబడిన భూములు, రుసుములు వగైరాలు దేవాలయములో నెరవేర్పవలసిన ప్రత్యేక కార్యములకై నిర్ణయించిరి. అట్టి ప్రత్యేకతలేని ఆస్తిని దేవాదాయముగా నిర్ణయించి, అట్టి ఆదాయమునుండియే ఖర్చులు జరుగుచున్నవి.

పూర్వీకులు భక్తి విశ్వాసములతో, నిహపరములగు భయాదులతో దేవతారాధనలు జరిపిరి-దాతలు గూడ నిహమున ప్రతిఫలమును, పరమునకు సాధనమనియు, దేవాలయములకు ఆదాయమును, దానిని చిరస్థాయిగా నుంచుటకు సనదులను కృపజేసిరి.

ఇట్లియబడిన భూములను గవర్నమెంటు అంగీకరించిరి. వారి ధర్మదృష్టిని వేనోళ్ళ పొగడవచ్చును.

పూర్వీకులవలె భక్తి శ్రద్ధలులేక, తమ జీవనోపాధి కొరకు సంపాదించబడినట్లు భావింపుచు వింత వింతలుగా చెప్పుకొను దేవాలయోద్యోగులు కుటుంబములుగా వృద్ధి జెందుచున్నవి.

పైనుదహరించినట్లుగా యీనాములను క్రయ విక్రయాదులకు వీలులేనందువలన, యేదో విధముగా నిలచియున్నవి. దేవాదాయమగు భూములు యీనాములుగా నుండు అవకాశము లేనందువలన పట్టా భూములుగా నుండునట్లు అనుజ్ఞనిచ్చిరి—దేవాలయమునకు సంబంధించిన భూములను యీనాములుగా కోరువారు దేవాలయమునకు సంబంధముగలవారే. కాని వారి స్వంత ఆస్తిలో దేవాదాయమెన్నటికినిచేరదు.

ఇట్టి భూములను దేవాలయమునకు సంబంధించిన వారి పేరుతో పట్టా రూపములో గవర్నమెంటు కాగితములలో వ్రాయబడెను. ఇది మిక్కిలి పొరబాటని విజ్ఞప్తి జేయుదున్నాను. భూములు దేవాలయమునకిచ్చినవి. వాటి ఆదాయములవలన దేవాలయములో ఉత్సవాదులు పర్వములు జరుగవలయును. అప్పుడు యీనాం కమిటీలో హాజరైనవారు ఉద్యోగస్థులు పారబాటున అట్టి పట్టాలను కొన్ని గ్రామాదులలో యే అర్చకుని పేరుననో రిజిష్టరులలో నమోదు జరిగి యుండెను. దానిని పురస్కరించుకొని దేవాలయం మాత్రము కలదని ప్రజలకు చూపించుచు, అట్టిపట్టాభూములనువిక్రయించివేలకువేలుగడించినఅర్చకులుగలరు.

ఇనాం భూములుగలవారు తాము స్వతంత్రులమని తలంచుచు అందు రాబడు ఆదాయమును దేవాలయమునకు చిల్లిగవ్వకూడ ఖర్చుచేయక అనుభవించుచున్నారు.

ఈ రెండు మార్గములు చట్టవిరుద్ధములేగాక దాతల మనోద్దేశ్యమునకు ప్రతికూలవర్తనము; దీనిని గర్హించదగినది. దాతల మనోద్దేశ్యమే దాతృత్వమునకు మూలకారణము.

దేవాలయమునకును సీమరులకు పీర్లకును జాగీరు గ్రామములు, యీనాములుగలవు. వారి శాస్త్రప్రకారము కుటుంబములోని పెద్దవాడు మాత్రమే ఉద్యోగముచేయ సమర్థుడగును. అందుచే మిగతా కుటుంబములోని వారి జీవనోపాధికిగాను కొంత ఆదాయమును నిర్ణయించిరి. యివి 2/3 భాగములు మిగతా 1/3వాటాలో ఖర్చులు చేయబడును. ఈ వినరము మొహమ్మదీయులకే పర్తించును. దీనిని హిందువులుగూడ నాధారము చేసుకొని అనుసరింపు దేవాలయములు గలవు. యీ భాగవివరమును వెంటనే రద్దుపరచుటావశ్యకము. హిందువులగు దేవాలయోద్యోగులు కుటుంబంలోని వారందరు తమ యుద్యోగ ధర్మముల నిర్వర్తింతురు.

పైన సూచించినరీతి ఆదాయము దినదినాభివృద్ధిలోనున్నది. ఆదాయం విస్తరించిన కొలది దేవాలయములందు పూజాదులు లోపించినవి. యిట్టి యీనాం భూములుగాని, పట్టాలుగాని గవర్నమెంటువారి అధీనములో నున్నచో సమృద్ధికరమగు నాదాయము దానికి కాబడే యదార్థమగు ఖర్చుకు అవకాశముగలదు. ఇది విచారణీయాంశము.

హిందువులలో అనేక జాతులు గలవు. విష్ణ్వాలయములు వైష్ణవ శాస్త్రప్రకారము, శైవాగమ ప్రకారము శివాలయములు నియమించబడెను. ఇది పూర్వ సాంప్రదాయము.

ఇప్పుడిప్పుడు ప్రజలలో భక్తి విశ్వాసములు గలుగుచున్నవి; మరియు పెంపొందుచున్నవి. అందరికి దేవాలయములతో సన్నిహితసంబంధ మేర్పడినది.

దేవాలయము దానికి సంబంధించిన ఆదాయము గవర్నమెంటు వారిది. దానిని యెప్పుడికప్పుడే వినియోగించవచ్చును.

ప్రతి దేవాలయమునకొక శోభ రావలయుననినచో కమిటీలద్వారాగాని, పంచాయతీబోర్డు వారితోగాని పని నెరవేర్చుకొనవచ్చును. ఆదాయ మన్యాక్రాంతమగు నవకాశముండదు. శాస్త్రసంబంధమగుటవలన ప్రభుత్వోద్యోగిగనో లేక గౌరవోద్యోగుగనో ఒకరిని నియమించి క్రమబద్ధమగు దేవాలయోద్ధరణమునకు పూనుకొనుటావశ్యకము.

దేవాదాయశాఖ నిజాం గవర్నమెంటు కాలమునుండి ఏర్పడినది. అందు (దక్ఖ) అన్ని దేవాలయములు రిజిష్టరులో నమోదు కాబడినవి. కాని యదార్థముగా గవర్నమెంటు స్వాధీనములోలేవు. చాలా భాగము దేవాలయ ఆదాయ వ్యయపట్టిక నొక దానిని దాఖలుచేయించుకొని ఆస్తి స్వాస్థులు తత్సంబంధుల స్వాధీనములోనేగలవు. (వకఫ్) కాబడిన దేవాలయము గవర్నమెంటుతో పూర్తి సంబంధముగలదిగా చట్టరీత్యా భావింపబడును. అట్టియెడ ఆ దేవాలయమునకుగల ఆస్తులు గవర్నమెంటుకు సంబంధము లేనిదిగ నుండదు. దేవాలయముల పోషణ సక్రమముగా జరుగనందున, మొత్తం దేవాలయములను వాటికిగల ఆస్తులను గవర్నమెంటు తన స్వాధీనపరచుకొని కార్యక్రమము నడిపించుట ముఖ్యము. యీ క్రమము కమిటీద్వారా సులభముగా జరిపించవచ్చును. ప్రతితాలూకా ఆఫీసులో దేవాలయములకు సంబంధించిన శాఖ యొకటి గలదు. అది దేవాలయోద్ధరణమునకు పూనికజేసినట్లు దృఢపడుట లేదు. వ్రాసినవాటినే దిద్దుచుండుట మాత్రము చూచుచున్నాము. ఇది శ్రేయోదాయకముగాదు.

శాస్త్ర సంబంధము గలిగిన దేవాలయములు శాస్త్రేతర వ్యవహారములలో జోక్యము కలిగించుకొనుట కూడదు. ప్రజలయందు భక్తిశ్రద్ధలు కలిగినను వారికి శాస్త్రముతో సంబంధము లేదు. దేవాలయములు ధర్మకర్త పూజారులు (అర్చకుల) స్వాధీనములో నుండును. వారు తమ యిష్టానుసారము పూర్వ సాంప్రదాయములకు విరుద్ధముగా నూతన మూర్తులను బెట్టు అధికారముండకూడదు. ఆ గమముల ననుకూల వర్తనమవసరము. ఉదాహరణానికిగాను విష్ణ్వాలయములలో శివమూర్తులనుగాని లేక యితర మూర్తులనుగాని నూతనముగా ప్రతిష్ఠించుట కూడనిపని. భక్తులకు వేళ తమకభిమాన మూర్తులను నెలకొల్పవలెనన్న నూతనముగా దేవాలయములను కట్టించవచ్చును. ఆక్రమము నిర్వహింపలేక యీ దేవాలయములనే ఉపయోగించు సూచనలు ప్రబలుచున్నవి. గాన ప్రతిదేవాలయములలోని మూర్తులను వ్రాయు రిజిష్టరు నొకదానిని యేర్పరచి గవర్నమెంటు ఆఫీసులలోనుంచుట ముఖ్యాతిముఖ్యం.

దేవాలయాలు పూర్వకట్టడములు; వాటిని బాగుచేయించుట ముఖ్యము. కాని కలిగిన కట్టడములలో మార్పులు జేసి దేవాలయాకారమునే మార్పు చేయుట తగని కార్యము. ప్రజలైనను అందు ఏ ఒక్కరైనను తమ యిష్టానుగతి నూతన కట్టడములు సంకల్పించుటయే తప్పు. గవ

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

13-12-1959 ఆదివారంనుంచి 19-12-1959 శనివారమువరకు

గ్రహగతి: కన్యలో రాహువు- తులలో శుక్రుడు- వృశ్చికములో కుజ, గురు, బుధులు- 15 వరకు రవి, ధనస్సులో శని 16 నుంచి రవి- మీనములో కేతువు- వృషభ, మిధున, కర్కాటకములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి అనారోగ్యముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది కాని కుటుంబ అరిష్టము, హాని ఇనుమడించిన క్లేశము, భీతి సంప్రాప్తమవుతవి. 15 వరకు అనారోగ్యము, 16 నుంచి దరిద్రదశ. 16, 17 తేదీలు మంచివి. అశ్విని - నాటకాది చిత్రవిచిత్రములయందు ఆసక్తి, 18 బంధుదర్శనము, ధన నిక్కచ్చి, ఇష్టమిత్రగోష్ఠి, ధన వ్యయము. 18 ఇష్టమిత్రగోష్ఠి, నీటికి సంబంధించిన వస్త్రలాభము. భరణి - ఆకస్మిక రాజసన్మానము, 13 బంధుదర్శనము, రాజవార్తాప్రసంగములు. 14ఇష్టమిత్రగోష్ఠి, కామచింత. 18 బంధుదర్శనము, జ్యోతిష విద్యాప్రసంగము. కృత్తిక - మిత్రజన సహాయము, 14 బంధుదర్శనము, పుణ్యక్షేత్రాచరణ. 19 బంధుదర్శనము, మతిమరపు, ఇష్టమిత్రగోష్ఠి, చిత్రవస్త్రధారణ.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము సుఖముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. ఆరోగ్య మొకవంక - అనారోగ్య మొకవంక ఉంటూనేఉంటవి. కలహము, హాని, వ్యసనము, క్లేశము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 18, 19 తేదీలు మంచివి. రోహిణి - తూతన కార్యనిర్మాణము. 15 ఇష్టమిత్రగోష్ఠి, శుచియైన వస్త్రధారణ. 19 బంధుదర్శనము, ధనలాభము. మృగశిర - పరిస్థితులు మారుట, 15 బంధుదర్శనము, అన్యకులజులతో పరిచయము.

మిధునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. ఆ భరణప్రాప్తియుంటుంది. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని దండుగలు, కలహము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 15 వరకు శత్రునాశము, 16 నుంచి అనారోగ్యము. ఆర్ద్ర - వంచకులైన మిత్రులవల్ల మోసము, 16 ఇష్టమిత్రగోష్ఠి, బద్ధకము. పునర్వసు- స్వస్త్రీ సౌఖ్య హాని. 16 బంధుదర్శనము, భోజనమువల్ల నీరసము.

కర్కాటకము:

పునర్వసు 4వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. సౌఖ్యము ఇనుమడించియుంటుంది. శుభప్రాప్తి యుండగలదు కాని దరిద్రదశ, కలహము, నైకల్యము సంప్రాప్తమవుతవి. 15 వరకు చిత్తచాంచల్యము, 16 నుంచి శత్రునాశము. పుష్యమి- ప్రాణమిత్రవైషమ్యము, 17 ఇష్టమిత్రగోష్ఠి, ఇతరుల వలన శ్రమ. ఆశ్లేష - చిత్తవిభ్రాంతి, 13 ఇష్టమిత్రగోష్ఠి, వింతవార్తలను వినుట. 17 బంధుదర్శనము, మృదుమధురపదార్థ భక్షణము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము లాభముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. శుభప్రాప్తి యుంటుంది. కాని కలహము, శత్రుభీతి, హాని, పీడ, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 15 వరకు లాభము, 16 నుంచి చిత్తచాంచల్యము. 13, 14 15 తేదీలు మంచివి. మఘ - మిత్రజనవశ కార్యానుకూలత,13 బంధుదర్శనము, ధన వ్యవహారములో ఆలోచన. ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యప్రస్థప్రాప్తి. 18 ఇష్టమిత్రగోష్ఠి,ప్రియవస్త్రధారణ. పుబ్బ - నూతనకార్యారంభము, 13 బంధుదర్శనము, ధన కీర్తి యమై ప్రయత్నము. 14 ఇష్టమిత్రగోష్ఠి, సాహసకార్యాచరణము. 18 బంధుదర్శనము, నాట్యదర్శనము. ఉత్తర - యత్నికృత కార్యసాధనము, 14 బంధుదర్శనము, ధనలాభము. 19 బంధుదర్శనము, అన్యస్థల నివాసము, ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛావిహారము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమాదముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. అదృష్టము కలసివస్తుంది. కాని అనారోగ్యము, విడువని వ్యయము, ఆపద, ఇనుమడించిన భీతి సంప్రాప్తమవుతవి. 15 వరకు సంపద 16 నుంచి లాభము. 16, 17 తేదీలు మంచివి. హస్త-సంగీత సాహిత్య సరసల్లాపములయందు ఆసక్తి, 15 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూలత, 19 బంధుదర్శనము మానసోల్లాసము. చిత్త - ప్రయత్నముతో కార్యసాధనము, 15 బంధుదర్శనము, కృషివిషయమై ఆలోచన.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. సంతోషము రెండుతెగకుండా ఉంటుంది. కాని హాని, భీతి సంప్రాప్తమవుతవి. 15 వరకు వ్యయము 16 నుంచి ఇనుమడించిన సంపద. 18, 19 తేదీలు మంచివి, స్వాతి - ఆకస్మిక ధనవ్యయము, 16 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము. విశాఖ-ఈప్సితకార్యవిఘ్నము 16 బంధుదర్శనము, చంచలమనస్సు.

వృశ్చికం:

విశాఖ 4వపాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము లాభముతో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. ఐశ్వర్యయోగము కొనసాగుతుంది. కాని నిర్బంధ పరిస్థితి, ఖేదము, త్రిప్పట, హాని, క్లేశము సంప్రాప్తమవుతవి. 15 వరకు స్థానచలనము 16నుంచి భీతి. 13, 14 తేదీలు మంచివి. అనూరాధ- రాజకీయ వ్యవహారభీతి, 17 ఇష్టమిత్రగోష్ఠి, చోరభీతి. జ్యేష్ఠ- రాజకీయ వ్యవహారాటంకము, 13 ఇష్టమిత్రగోష్ఠి ధన కార్యప్రయత్నము. 17 బంధుదర్శనము, శుభ వార్తాప్రసంగము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఆరోగ్యము బాగుండదు. హాని, దుఃఖము, విరోధము, ఆపద, సంతాపము సంప్రాప్తమవుతవి. ఇట్లున్నా సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. 15 వరకు వ్యయము 16 నుంచి స్థానచలన సూచనలు. 18, 19 లు తప్ప తక్కిన అన్ని తేదీలూ మంచివే. మూల- రాజకీయ వ్యవహార జయము, 13 బంధుదర్శనము ధనప్రాప్తి. ఇష్టమిత్రగోష్ఠి అకాలభోజనము, 18 ఇష్టమిత్రగోష్ఠి,సత్కథాశ్రవణము. పూర్వాషాఢ- రాజకీయ వ్యవహార జయము 13 బంధుదర్శనము, ధనలబ్ధి. 14 ఇష్టమిత్రగోష్ఠి, అన్యసహాయాపేక్ష, 18 బంధుదర్శనము, వర్తకజన స్నేహము. ఉత్తరాషాఢ - మహామహుల మైత్రి, 14 బంధుదర్శనము ధనలాభము, 19 బంధుదర్శనము, సంగీత సరసల్లాపములు, ఇష్టమిత్రగోష్ఠి వినోదక్రీడాసక్తి.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈవారము నష్టముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. సంతోషము విడువకుండా ఉంటుంది. కాని సంతాపము, అవమానము, శోకము సంప్రాప్తమవుతవి. 15 వరకు ఆరోగ్యము 16 నుంచి వ్యయము. 16, 17, 18, 19 తేదీలు మంచివి. శ్రవణం- స్వాధికారాభివృద్ధి, 15 ఇష్టమిత్రగోష్ఠి మధురపదార్థభక్షణము, 19 బంధుదర్శనము, ధనలాభము. ధనిష్ఠ-మిత్రజనసల్లాపము, 15 బంధుదర్శనము, దేవతారాధన.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. స్త్రీ లాభము నవకూరుతుంది. కాని పొరబాటు, ఇబ్బడిగా ధనవ్యయము సంప్రాప్తమవుతవి. 15 వరకు జయము, 16 నుంచి ఆరోగ్యము. 18, 19 తేదీలు మంచివి. శతభిషం-అకారణ శత్రుత్వము, 16 ఇష్టమిత్రగోష్ఠి అధిక వ్యయము. పూర్వాభాద్ర- కించిద్ధనలాభము, 16 బంధుదర్శనము, పుణ్యక్షేత్రాచరణ.

మీనం:

పూర్వాభాద్ర 4వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము లాభముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. వైరము, త్రిగుణీకృత భయము, కార్యవిఘ్నము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. ఇట్లున్నా సంతాన శ్రేయస్సు ఒనగూడుతుంది. 15 వరకు దరిద్రదశ 16 నుంచి జయము. 13, 14 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర - యత్నీకృత కార్యాలస్యము, 17 ఇష్టమిత్రగోష్ఠి శరీరపీడ. రేవతి- ధనకీపయమై ప్రయత్నము, 13 ఇష్టమిత్రగోష్ఠి కార్యవైకల్యము, 17 బంధుదర్శనము, నీటికి సంబంధించిన వస్త్రలాభము.

ఆహార సమస్య - ప్రభుత్వ కర్తవ్యం

శ్రీ మాదల వీరభద్రరావు

నేడు మన రాష్ట్రంలో ఆహార సమస్య క్లిష్టంగా పరిణమించింది. అధిక ఆహారోత్పత్తి చేయటం అలా వుంచి, పండినదాన్ని సక్రమంగా పంపిణీ చేసే ప్రయత్నం లేకుండా వుంది. సామాన్య ప్రజల జీవితము దుర్భరమౌతున్నది. ఈ ఆహార సమస్యా పరిష్కారంమీదనే దేశ భవిష్యత్తు ఆధారపడివుంది. ఇప్పుడు తృతీయ ప్రణాళిక రూపొందించనున్నారు. కాని దీనికింతవరకు దరి, దోవ కనుపించడంలేదు. మన రాష్ట్రములోని ఆహార సమస్యను పరిశీలించుదాం.

రాష్ట్రంలో అధికాహారోత్పత్తి

మన ఆంధ్రప్రదేశ్‌లో 1955-56 సంవత్సరంలోనే 54 లక్షల 21 వేల టన్నుల ఆహారోత్పత్తి జరిగిందని అన్నారు. అంటే 1949-50 సంవత్సరంనాటికంటే అదనంగా 14లక్షల 11 వేల టన్నుల వృద్ధి సాధించబడింది. 2వ ప్రణాళికా కాలంలో అదనంగా 16 లక్షల టన్నుల పంట పండించాలని నిర్దేశించబడింది. మొదటి మూడేండ్లలోను 7 లక్షల టన్నుల వృద్ధి జరిగిందన్నారు. 1959 లో పంట వరి, జొన్న కలిపి 58 లక్షల టన్నులు పండిందనీ, అందులో 36 లక్షల టన్నులు మన రాష్ట్ర జనాభాకు ఒక్కొక్కరికి 14న్నర ఔన్సుల చొప్పున లెక్క గట్టి, 30 లక్షల టన్నుల బియ్యం పోగా మిగతా 6 లక్షలు ఎగుమతులు చేయగల్గి వున్నామని ఆహార మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు విశదీకరించారు.

గత శాసన పరిషత్తులో సమాధానము చెపుతూ "భారత రాష్ట్రాలకు గాను కేంద్రం కోరుతున్న 7 లక్షల టన్నుల బియ్యం సరఫరా చేయగల్గి వున్నామ"ని ముఖ్యమంత్రి అన్నారు. ఇటీవలే ప్రభుత్వ ప్రకటనమేరకు 8 లక్షల టన్నులు ఎగుమతికి వీలున్నదని తెలుస్తున్నది. 1959 సెప్టెంబరు చివర వరకు 50,59,300 ఎకరాలు వరి ఆయకట్టు వుంది. నిరుటికంటే యిది 3 శాతి అధికంగా వుంది. గత 5 ఏండ్లలోను 10 శాతి వృద్ధి ఎక్కువైనట్లు గవర్నమెంటు లెక్కలు స్పష్టపరుస్తున్నవి.

మనకు కృష్ణా,ఉభయ గోదావరులు, గుంటూరు, నెల్లూరు, నిజామాబాద్ మొదలగు జిల్లాలు మంచి డెల్టాలుగా వున్నవిగాబట్టిన్ని, నదీ కాల్వలక్రింది నీటితో తదితర చోట్ల కంటే మన రాష్ట్రంలో పల్లపు సాగు కొంత ఎక్కువగానే వుందని చెప్పవలసి వుంది.

ఐతే, ఆహార పరిస్థితి యింత క్లిష్టముగా తయారు కావటానికి కారణాలేమిటి? ఒకవైపు వుత్పత్తి యెక్కువ అవుతున్నదనీ, ఆయకట్టు హెచ్చుతున్నదనీ ప్రభుత్వ అంచనాలు లెక్కలు స్పష్టపరుస్తున్నవి. కాని మరొక చెంప నీటి ధరలు నానాటి పెరుగుతూనే వున్నవి. గ్రొత్త, పాతల మధ్య ధాన్యాదుల ధరలు కొంత పెరగటం సహజమేననుకున్నా, యిప్పటికీ తగ్గు ముఖం పట్టకుండానే వున్నవి.

ధరల పెరుగుదల

1959 మార్చిలో బియ్యం ధర మణుగు రు. 17-18 లు;ఏప్రిల్ నెలలో యిది 18-66 లకు పెరిగింది. మే, జూన్ నెలలనుంచి రు. 19-47 లకు; తర్వాత రు. 19-63 ల వరకున్నూ పెరిగినవి. చివరకు యిప్పటి ధర 28 రూపాయలకు మించివున్నదని 2 నెలల క్రితమే శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు.

ఒక్క ఆహార ధాన్యముల ధరలే గాక, కందులు, పెసలు, చింతపండు, మిరపకాయలు మున్నగునవన్నీ విపరీతంగా పెరగటం చూస్తున్నాము. చీరాల, పేరాల ప్రాంతంనుండి ఒక చేనేత పారిశ్రామిక సోదరుడు యిలా వ్రాస్తున్నాడు.

"ఇదివరలో (30 తులాలు) చింత పండు బేడాకిచ్చేది, యీనాడు 0-10-6 అమ్ముచున్నది. మిరపకాయలు సవాశేరు 0-8-0 యిచ్చేవి, యిప్పుడు 1-4-0 అమ్ముతున్నవి. మానిక పెసలు 1-8-0; కందిపప్పు 1-12-0".

మరొక విలేఖరి యీ లెఖ్ఖల వివరాలిస్తున్నాడు.

నిరుటికీ యీ ఏటికీ ఎంత వ్యత్యాసమో చూడండి.

1958-1959 లలో బియ్యం బస్తా 56 రూ—65 రూ. జొన్నల బస్తా 3-8-0—7 రూ. పుల్లలు మణుగు 1 కి 0-8-0—0-12-0 చింతపండు వీశె 0-14-0—3-0-0 మిర్చి వీశె 2-4-0—5-4-0 బెల్లం వీశె 0-10-0—1-4-0 మంచినూనె వీశె 1-12-0 — 2-8-0 కందిపప్పు సేరు 0-8-0—0-13-0.

గత 2 నెలలనుంచి పంచదార ధర పెరుగుదల ఎల్లరకూ తెలిసిందే. శేరు పంచదార 1 రూపాయికి అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాని శేరు 1-6-0 పెట్టినా లభ్యమగుటలేదు. బియ్యం బస్తా ధర-మిల్లువద్ద గిట్టుబాటు, రవాణా; కూలీ ఛార్జీలు వేసుకొని మొత్తం హైదరాబాద్ లాటి సిటీలకు చేర రు. 69-6-0 లు అని నిర్ణయించింది. కాని రాజధాని నగరంలో 90 రూపాయలవరకు మార్కెట్‌లో అమ్ముతున్నారు. ఈ 20 రూ. ల తేడా ఎక్కడిది? ఎవరు హరించుతున్నారు అంటే సమాధానమిచ్చే ప్రభుత్వ ప్రతినిధులు లేరు. ఈ ధరల పెరుగుదలవల్ల సామాన్య ప్రజల, మధ్య తరగతి వారి జీవన పరిస్థితులు తారుమారౌతున్నవి.

ఆహార శాఖ వైఖరి

ఈనాటి దుస్థితికి ఆహార మంత్రి-వ్యవసాయ శాఖ కూడా కారణమనీ, పెరుగుతున్న ధరల విషయంలో వీరు నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పవలసి వుంది. ప్రజలంతా ధరలు పెరుగుతున్నవని ఒక చెంప గోలపెడుతుంటే, శ్రీ తిమ్మారెడ్డిగారి, వ్యవసాయ శాఖ వైఖరి మరో విధంగా వుంది.

వారికి నేటి పెరుగుదల అంత ఎక్కువగా లేదట. ఇతర రాష్ట్రాలతో పోల్చి సంతృప్తిపడుచున్నారు. పట్టణ కార్మికులు, మధ్య తరగతివారేగాదు ధరల పెరుగుదల తాకిడికి తట్టుకోలేనిది.బాగాపుష్కలంగా పండి, తమకు సరిపోగా, యింకా అమ్మకొని లాభించగలిగిన భూస్వాములు తప్ప అత్యధిక సంఖ్యాకులైన గ్రామ రైతులు గూడా మనుపర్తికి చాల కొనుక్కోవలసి వస్తున్నది.

ధరల పెరుగుదలకు కారణాలు

తాడేపల్లి, విజయవాడ మార్కెటులలో కేరళ, మద్రాసు వర్తకులు ఎక్కువ ధరకెట్టి సరుకును ఖరీదు చేస్తున్నదున మన రాష్ట్రంలో కృత్రిమంగా కొరత సమస్య ఏర్పడిందనీ కేరళకు ఎగుమతులు జరగటం మూలంగానే మన కింత ధరలు పెరుగుతున్నవని మన మంత్రులు చెప్పటానికి సంకోచించడం లేదు. మన రాష్ట్రంనుంచి ప్రభుత్వం ద్వారా కేరళకు పంపబడిన ధాన్యం 25 వేల టన్నులు మాత్రమేననీ తెలియుచున్నది. యివిగాక ప్రయివేటు వ్యాపారస్తులు మరికొన్ని వేల టన్నులు కొని ఎగుమతిచేసి యుండవచ్చును కాని 6,7 లక్షల టన్నులు ఎగుమతిచేయుట లేకపోవటమే దీనికంతా కారణమని మరొక వాదన లెస్తున్నారు. మిగులు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో, కేరళ, మద్రాసు మున్నగు దక్షిణ రాష్ట్రములు కలిపి కేంద్ర ప్రభుత్వం ఒక ఆహార మండలమేర్పరిచింది. కొంత కేంద్రం, మరికొంత ధాన్యం ప్రయివేటు వర్తకులు కొనుక్కొని ఎవరిష్టమొచ్చినట్లు వారు ఎగుమతులు చేసుకోకుండా, రాష్ట్రావసరాలకు పోను, మిగులు ధాన్యాన్ని ప్రభుత్వమే ఒక పద్ధతి ప్రకారం తరుగు రాష్ట్రాలకందజేయడంటకు వీలుగా వుండేటట్లు "ప్రత్యేక ఆహార మండల" ప్రతిపాదన మంచిదిగా సేయుండవచ్చును. కాని యివి ఏమీ ముఖ్య కారణాలుకావు. ఆహార ధాన్యాల ఉత్పత్తిమీద, అమ్మకాలమీద ప్రభుత్వానికి కంట్రోలు లేకుండా వుంది. భూస్వాములు తమ అదనపు ధాన్యాన్ని అమ్మకోటం మూలంగా, మళ్ళీ ఎక్కువ ధరలుపెట్టి, సామాన్య రైతాంగం మార్కెట్‌లో కొనుక్కోవలసిన దుర్గతి పట్టింది. గ్రామాలలో యిలా ఒక విచిత్ర పరిస్థితి ఏర్పడిందనవచ్చు.

పంట కళ్ళాల కాలంలోనే ప్రభుత్వం కొంత ధాన్యాన్ని కొనుగోలు చేసి, తరుగు ప్రాంతాల్లోను, పట్టణ కార్మిక కేంద్రాలలోను నిల్వఉంచి సరసమైన ధరలకు అమ్మగలిగిన స్థితిలో ఉంటే, పేరాశగల వ్యాపారులు యథేచ్ఛగా యిలా ధరలు పెంచగలిగేవారు కారు. ధాన్య వ్యాపారం కొనుగోలు, అమ్మకాలమీద ప్రభుత్వ అజమాయిషీ లేకుండాపోయింది. "ప్రభుత్వపరంగా వ్యాపారం చేయాలనే" ప్లానింగు కమీషన్, ప్రభుత్వ నిర్ణయం కాగితపు ప్లానుగానే వుండిపోయినది. ఆహార ధాన్యాలను నిల్వచేయడానికి సరియైన గిడ్డంగులే లేవను కారణం చూపుతున్నారు. ప్రజాభిప్రాయాన్ని పాటించి, చౌక ధాన్యం డిపోలు ఏర్పాటుకు పూనుకోటంలేదు. పెట్టిన చోట్లనైనా వీటిని జయప్రదంగా నడిపించుటకు తగిన శ్రద్ధతీసుకొనటంలేదు. హైదరాబాద్, సికింద్రాబాద్ పట్టణాలలోని చౌక ధాన్యం డిపోలు పని చేస్తున్న తీరు అందరికీ అనుభవైక వేద్యమే.

సరిపోక్షర మార్గాలు

8 లక్షల టన్నులు అదనంగా పండించటంవున్న రాష్ట్రంలోనే ఆహార సమస్య యింత క్లిష్టతరంగా తయారైంది. దీనినింక నుపేక్షా భావంతో చూడటం క్షంతవ్యంగాదు. ఆంధ్రావనిలో చౌక ధాన్యపు డిపోలకై ఆందోళన, రాయబారములు జరుగుతున్నవి. వీటిని ఎవరో రాజకీయ ఆందోళనాపరులు గావిస్తున్నారులే అనే యీ సడింపు సరికాదు. అది వాస్తవ పరిస్థితులను గమనించకపోవుటయే అవుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రస్తుత వైఖరి మార్చుకొనకపోతే ప్రజలకు ఘోరాపచారం చేసినవారౌతారు. ప్రభుత్వం 4 లక్షల టన్నులు ధాన్యం పెద్ద భూస్వాములనుండి, గుత్త వ్యాపారులనుండి సేకరించుటకు సరియైన సమర్థవంతమైన యంత్రాన్ని ఏర్పాటు చేయాలి. మంచి గిడ్డంగులలో చెడిపోకుండా నిల్వవుంచాలి. కొనుగోలుదార్లు, ఉత్పత్తిదార్లను దృష్టిలో వుంచుకొని, న్యాయమైన ధరలు నిర్ణయించేసి అవి అందరికీ తెలిసేటట్లు బహుళ ప్రచారం గావించాలి. నిర్ణీత ధరలకు మించి అమ్ముతున్న పేరాశగల వర్తక వ్యాపారులపై నిర్దాక్షిణ్యంగాగట్టి చర్యలు తీసుకోవాలి. అవసరమైన చోట్ల చౌక ధాన్యపు డిపోలేర్పరచి ధాన్యం నిర్ణీత ధరలకందించాలి. మనకు పండిన ధాన్యం వర్తకైనా, సక్రమంగా పంపిణీ చేయాలి. లేకుంటే కృత్రిమంగా కరువు కాటకాలు సృష్టించిన వారౌతారు. అసంఖ్యాక సామాన్య జనుల, మధ్య తరగతి ప్రజల జీవితాలతో చెలగాట మాడినవారౌతారు. ప్రభుత్వం తత్క్షణం అఖిల పక్ష నాయకులతో సమావేశముజరిపి, ఆహార సమస్యా పరిష్కారమునకు పూనుకోటం తక్షణ కర్తవ్యంగా వుంది.

రవీంద్రుడు:

(3 వ పేజి తలువాయి)

humanity and amazingly wide scholarship], లోక విఖ్యాతి గడించినవాడునగు డా॥ వింటర్నిట్జు [Dr. M. Winternitz] వ్రాసిన లేఖలు తెలుపగలవు. ఇవి 1921 సంవత్సరమున వ్రాయబడి, 1958 వేసవికాలపు విశ్వభారతి పత్రికలో ప్రచురింపబడినవి. ఈ విద్వాంసుడొక రేండాది శాంతినికేతనమునందధ్యాపకుడుగా [Visiting Professor] పని చేసెను. అతడు వ్రాసిన ఉత్తరమిది:

ఆర్యోత్తమా,

నేను నీ గ్రంథములను జదివినపుడు భారతభూమిలో వేదకాలమునాటి ఋషులు, వాల్మీకి, మహాభారతకవులు అశ్వఘోషుడు, భాసుడు, కాళిదాసు, దండి, భవభూతి మొదలుకొని జయదేవ తులసీదాసులవరకును వచ్చిన వరుసలో నీవు చివరివాడవని తోచుచున్నది.

ఆనాడు వేదర్షులచే నుపక్రమింపబడిన కార్యము నీ కావ్యములతో పరిపూర్తి కెందినట్లూహించెదను. నేటికిని భారతీయులయందు మహత్తరమగు ఆధ్యాత్మిక శక్తులుదాగియున్నవనియు, ఇప్పటికిని పాశ్చాత్యులమగు మాకు ఆర్యావర్తమింకను ఎంతయో బోధింపగలదనియు, భవిష్యత్కాలమునగూడ భారతదేశము మహోన్నత విజ్ఞానసీమయుగా [A seat of highest mental culture] నుండుటకు సందియములేదనియు, తలచుటకు నీరచనలు నిదర్శనములైనవి.

.....

గురుదేవా, ఇక్కడ నరకమనుభవించుచున్న మాకు ఈ దినములలో రవీంద్రనాథ ఠాకూరువంటి మహాపురుషులున్నారనియు మాతో కలిసి మెలిసి జీవయాత్ర సలుపుచున్నారనియు మాకెంత సంతుష్టియు, మన శ్చాంతియు కలుగుచున్నవో చెప్పజాలను. [Honoured Master, In this hell in which we live in these days, it is no small comfort to know that such men as Rabindranath Tagore live and more amongst us.]

(ఆలిండియా రేడియో హైద్రాబాద్ సౌజన్యముతో)

కవకాశమున్నదనుకుంటున్న దానిలో యీ 40, లేక 50 వేలు ఎన్నోవంతు?

ఆంధ్రకు ప్రత్యేక ఆహారమండలం

వ్యవసాయ విజ్ఞానం:

భూసారం వృద్ధిచేసే పద్ధతులు

ప్రొఫెసర్ యన్. యస్. అవ్‌దోనిన్

భూసారం— నేలలో పోషకపదార్థాలూ తేమా ఉంటే చాలు, అదే భూసారం అనుకోడానికి వీల్లేదు. కావలసినంత తేమా పోషక పదార్థాలూఉండి కూడా పంట హీనంగా పండిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఉదాహరణకి, ఎరువులద్వారా పోషకపదార్థాలనీ, ఇరిగేషన్ ద్వారా నీటిని అందచేసినప్పటికీ ఉప్పునేల్లల్లో అంటే చవిటి నేలల్లో పంట పుష్కలముగారాదు. అటువంటి నేలలో మొక్కలకు కావలసిన పోషక పదార్థాలూ తేమా కూడా ఉంటాయి; అయినా మంచిసారం ఉండదు. భూసారానికి మొక్కల విశిష్ట లక్షణాలతో సన్నిహితమైన సంబంధం ఉంటుంది. ఒకేరకం నేల కొన్ని రకాల మొక్కలకి సారవంతమైనది కావచ్చు; మరికొన్ని రకాల మొక్కలకి సారహీనమైనది కావచ్చు.

ఫలసాయాన్నిబట్టి భూసారాన్ని నిర్ణయించాలి. పంట ఎంత ఎక్కువ లభిస్తే, భూసారం అంత ఎక్కువ ఉన్నట్టు లెక్క. భూసారం పరిసర లక్షణాలనుబట్టికూడా ఉంటుంది. మితిమీరిన ఆమ్లాలు ఉంటేకూడా, ఉప్పుపదార్థాలు ఎక్కువుండే చవిటి నేలలో మోస్తరే ఫలసాయం తగ్గిపోతుంది. అనేకరకాల నేల్లల్లో మొక్కలకి విషప్రాయమైన పదార్థాలు ఉంటాయి. ఉదాహరణకి సాడ్ పోడ్జాల్ నేలల్లో (ఇది రేవడి నేల మోస్తరుగా ఉంటుంది. ఇది రష్యాలోనే తప్ప మరెక్కడా కనపడదు) ఆమ్లాలు అధికంగావున్నచోట్ల అల్యూమినియం, మాంగనీస్, ఇనుముల రసాయన మిశ్రాలు ఉంటాయి. ఇవి సాంద్రంగా ఉన్నప్పుడు మొక్కలకి విషంలా పని చేస్తాయి.

పోషక పదార్థాల్నిబట్టేకాకుండా వాటి పరస్పర ప్రమాణ సంబంధాలను బట్టికూడా భూసారం ఉంటుంది. మొక్కలకి కావలసిన పోషక పదార్థాలను కావలసినంతగా సప్లయి చేసినప్పుడు, వాటిలో ఏ ఒకటి రెండు పదార్థాలు కావలసిన దానికంటె ఎక్కువగా ఉన్నాసరే, భూసారం క్షీణించి పోతుంది.

సూక్ష్మజీవుల ప్రభావం

భూసారంపైన సూక్ష్మజీవుల ప్రభావం అపరిమితంగా ఉంటుంది. మామూలుగా మొక్కలకు అందుబాటుకుదారాని పోషక పదార్థాలను సూక్ష్మజీవులు అందుబాటులోకి తెచ్చి పెడతాయి. మొక్కల వ్రేళ్ళ చుట్టూ సూక్ష్మజీవులు అసంఖ్యాకంగా చేరతాయని సూక్ష్మజీవ శాస్త్రజ్ఞులు నిరూపించారు. మొక్కలు విసర్జించే పదార్థాలను ఆహారంగా తీసుకుని బ్రతకడంకోసం అవి మొక్కల వ్రేళ్ళ చుట్టూ చేరతాయి. ఈ మాదిరి సహజీవనంలో పరస్పర ప్రయోజనం ఉంది. సూక్ష్మజీవులకూ ఆహారం లభిస్తుంది, జీవరసాయనిక విపాకంవల్ల విసర్జిత పదార్థాలబాధ మొక్కలకూ తప్పిపోతుంది. ఈ దృష్టితోచూస్తే ఈ సూక్ష్మజీవులు మొక్కలకు పాకీపని చేస్తాయనవచ్చు.

అయితే, సూక్ష్మజీవులు అన్నీ మొక్కలకు ప్రయోజనకరమైనవి కావు. వాటిలో కొన్ని మొక్కలకు హాని చేసేవీ, భూసారం క్షీణింపచేసేవీ ఉంటాయి. ఇందుకు కారణం కొన్ని సూక్ష్మజీవులు మొక్కల వ్రేళ్ళ లోపలప్రవేశించి తెగుళ్ళు పుట్టిస్తాయి. కొన్ని రకాల సూక్ష్మజీవులు విసర్జించే పదార్థాలు మొక్కలకు విషప్రాయమౌతాయి. అంటే భూసారంపైన సూక్ష్మజీవుల ప్రభావం రెండు విధాలుగా ఉంటుందన్నమాట. ఒక విధంగా అవి పోషక పదార్థాలు కొన్నిటిని మొక్కలకు అందుబాటులోకి తెచ్చి, మొక్కలు విసర్జించిన పదార్థాలను హరించివేసి భూసారాన్ని వృద్ధి పరుస్తాయి. ఇంకోవిధంగా, విషప్రాయమైన పదార్థాలను సృష్టించి భూసారాన్ని క్షీణింప చేస్తాయి.

నైసర్గిక లక్షణాలు

భూసారం నైసర్గిక లక్షణాలపైన కూడా ఆధారపడి ఉంటుంది. కాలక్రమంలో పైపొరగా ఏర్పడి చిక్కైంకట్టిన మోస్తరు నేలలో అయితే, నేల లోపల వాయువు ప్రవేశించి ఉంటుంది కాబట్టి, మొక్కల వ్రేళ్ళకి కావలసినంత ప్రాణవాయువు లభ్యమౌతుంది. అలా కాకుండా నేలలో పేరే పై పొరలు ఏర్పడకుండా ఆదినుంచీ సహజ స్థితంగా నిలిచివున్న గట్టిపొరలే వుంటే, మొక్కలవేళ్లకి ప్రాణవాయువు కరువౌతుంది. ఉప్పునేల్లల్లో పై పొర గట్టినేల అయితే మొక్కలవ్రేళ్లు ప్రాకడానికి అంతరాయం ఏర్పడుతుంది. మట్టి రంగుల్లో తేడాలనిబట్టి కూడా కేడిమి చేకూర్చే లక్షణం మారుతుంది. అంటే, భూసారాన్ని నిర్ణయించడంలో మొక్కల పోషక పదార్థాలూ, తేమా అందుబాటునిబట్టి నిర్ణయించేపద్ధతి ఇంక చెల్లదనుకోవాలి. ఎందుచేతనంటే భూమియొక్క సారం అంటే పంట పండించే ఉర్వరాశక్తి, పోషక పదార్థాలపైనా నీటిపైనా మాత్రమే కాకుండా మొక్కల పెరుగుదలకీ, వృద్ధికి తోడ్పడగల అన్ని లక్షణాల సమష్టి ప్రభావంపైనా ఆధారపడి ఉంటుంది. అందువల్లనే భూసారాన్ని వృద్ధిపరచడంలో పోషక పదార్థాలనూ నీటిని అందచెయ్యడంతో బాటు ఇతర లక్షణాలనుకూడా సదుపాయ

AM-678

అమృతాంజనమ్

నొప్పులతో కూడిన వ్యాధులు మురికకుండా కుదురుతాయి



అమృతాంజనము బాధను నివారించడమే గాక బాధ కారణాన్ని కూడా నిర్మూలిస్తుంది. ఇది రక్త సంచయాన్ని శమింపజేసి రక్త ప్రవాహాన్ని క్రమపరచుటకు ఉపకరించును.
ప్రతిసారి దీనిని అతి కొంచెము ఉపయోగించవలసి ఉండడంచేత ఒక బుడ్డి నెలలతరబడి వస్తుంది.
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు-4, బొంబాయి-1 కలకత్తా & న్యూఢిల్లీ

దమ్ము దగ్గు వ్యాధులకు అమోఘచికిత్స

దుర్భరమైన ఆస్త్మా యనబడు దమ్ము దగ్గు వ్యాధినుండి శాశ్వత విముక్తి పొందాలంటే—

వంశానుగత సాంప్రదాయ అనుభవ ఆయుర్వేద వైద్యులగు శ్రీ బొడ్డుశేఖరయ్యగారిని సంప్రదించి వారికి దైవసంఘటనచే లభ్యమైన అమూల్యౌషధ ప్రభావముచే పునరారోగ్య ప్రాప్తి నందండి.

నోటు :-

1. మా ఔషధములన్నియు శాస్త్రోక్తంగా తయారు చేయబడినవి.
2. ఇకముందు మా మందుల సీసాలపై యీ ఫొటో గుర్తు వుండగలదు.
3. ఫీసు 10 రూపాయిలు మాత్రమే.
4. C. Rly. స్టేషను జనగామ లేక ఆలేరు నుండి సిద్దిపేటకు పోవు బస్సులపై ముస్త్యాలకు చేరుకొనుటకు మంచి సౌకర్యములు కలవు.
5. పత్రికా ప్రకటన ముఖ్యోద్దేశము: అసూయాపరుల దుష్ప్రచారముల నరికట్టుట.

బొడ్డుశేఖరయ్య, ఆయుర్వేదిక్ డాక్టర్
ముస్త్యాల పోస్టు, జనగామ తాలూక.

వాణిజ్యవ్యాపారాలు

మోర్స్ కల్పసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్ - హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, డిసెం 12
(పల్లా ఒక్కంటికి 120 శేర్లు

దొడ్డు బియ్యం	53-0-0 53-8-0
నెంబర్లు కొ॥	56-0-0 56-0-0
కొత్తసాంబర్లు	61-0-0 62-0-0
నూకలు	32-0-0 42-0-0
వరంగల్ సాం. పా॥	84-0-0 84-8-0
కందులు పెద్దవి కొ॥	51-0-0 52-8-0
కందులు చిన్నవి కొ॥	40-0-0 43-8-0
మినుములు	48-0-0 51-8-0
సెనగలు	40-0-0 41-0-0
బెల్లం	57-0-0 70-0-0
పెసర్లు కొ॥	49-0-0 53-0-0
తెల్లజొన్నలు	51-0-0 52-8-0
పచ్చజొన్నలు	39-0-0 40-8-0
మిరపకాయలు	200-0-0 290-0-0
పసుపు	115-0-0 125-0-0
ఉల్లిగడ్డ	17-0-0 25-0-0
చింతపండు కొ॥	160-0-0 210-0-0
తెల్లనువ్వులు	93-0-0 100-0-0
సజ్జలు	40-0-0 43-0-0
పెద్ద కందిపప్పు	80-0-0 85-0-0
చిన్న కందిపప్పు	65-0-0 70-0-0
సెనగపప్పు	48-0-0 51-0-0
పెసరపప్పు	70-0-0 71-0-0
మినుప పప్పు	70-0-0 708--0
ఆముదాలు	
లంకపిండి	55-0-0 57-0-0
ఇలాతికాయ చి॥	56-0-0 60-0-0
యెర్రి నువ్వులు	92-0-0 92-8-0
యెర్ర బొబ్బర్లు	

(12 శేర్ల మణుగు)

అల్లం	
యెల్లిగడ్డ	10-0-0 13-0-0
పల్కునూనె	
ఆలుగడ్డలు	4-0-0 4-8-0

దక్షిణ భారత హిందీప్రచార సభవారు 1960 ఫిబ్రవరిలో జరుపు హిందీ ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాష పరీక్షలకై దరఖాస్తులకు ఆఖరు తేదీ డిసెంబర్ 22. లేట్ ఫీజుతో సహా డిసెంబర్ 29 వరకూ పంపవచ్చును.

నేడే చూడండి!

శభాష్ రాముడు

జగత్ టాకీస్ - సైదాబాదు
నేడు 3-00, 6-00, 9-30 గం॥

రేడియో కార్యక్రమం

హైద్రాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)
14 డిసెంబరు సోమవారం

ఉ॥ 6-30 సుప్రభాత్ (ఎ.కె), 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 నూరి జహాన్ బేగమ్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 ఎస్. రామకృష్ణయ్యర్ 1-30 శాస్త్రీయ సంగీత్ (కె), 1-50 తె-వా, 2-00 వేణువు:నిలయ విద్వాంసుడు, 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు -ఉర్ దూ-, 2-50వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 పాఠశాల విద్యార్థుల కార్యక్రమము, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 వాసవదత్త నాటిక (హిందీ), రచన: ఆర్.సి. టాండన్, 7-00 తె-వా, 7-15 కథానిక -ఉర్ దూ-. 7-30 విజయవాడ నుండి కథలే, 7-45 విజయవాడ నుండి కథలే, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 నూర్జహాన్ బేగమ్, 9-45(విజయవాడ నుండి కథలే), 10-00 నూర్జహాన్ బేగమ్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

42.02మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 వేణువు: నిలయ విద్వాంసుడు, 2-20 ఎస్. రామకృష్ణయ్యర్, 2-50 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

3-45 హైద్రాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 లలిత్ సంగీత్ (ఎ-కె), 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1మీ (840 కిలోసై)

ఉ॥6-30కుభోదయం, 6-40భక్తిరంజని, 7-00 తె.వా, 7-15 నూర్జహాన్ బేగమ్ (హైద్రాబాద్ నుండి కథలే), 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 పట్నాల పల్లారావు: క్లారినెట్, 1-30 ఆకాశవాణి రికార్డులు, 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 శ్రోతలు కోరిన పాటలు, 3-45 పాఠశాలలకు, 4-15వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె.వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము విశేషాలేమిటి? కోళ్ళ పెంపకము సూచనలు, 7-30 "విశ్వవిద్యాలయాలకు" ప్రశ్నోత్తర కార్యక్రమము, 7-45నేదునూరికృష్ణమూర్తి ఎ. రామస్వామి:వయొలిన్, డి.రామమోహన్ రావు: వయొలిన్, 9-00 ఆం.వా, 9-15 నా జీవిత కాలములో-డా॥ సుబ్బరాయన్ ప్రసంగము, 9-30 సంగీత రూపకాల నుండి పాటలు (కె) శ్రీనివాసకల్యాణం, 9-45 "రసమయి" సారస్వత కార్యక్రమము, 10-00 పట్నాల పల్లారావు: క్లారినెట్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి

సదాశివపేటలో వ్యవసాయదారుల సభ

సదాశివపేట, డిసెం 12

6-12-59 ఆదివారమునాడు మెదక్ జిల్లా సదాశివపేటలో శ్రీయుత బచ్చు వేంకటేశ్వరగుప్తగారి అధ్యక్షతనవ్యవసాయదారుల మహాసభ జరిగినది.వివిధ విషయముల చర్చజరిగిన పిదప వ్యవసాయ దారుల సంఘమొకటి ఏర్పాటు చేయుటకై నిర్ణయము జరిగినది. యీ క్రింద వ్రాయబడిన తాత్కాలిక సంఘమును సభ్యులెన్నుకొనిరి. కార్యనిర్వాహక వర్గమును ఎన్నికైన సభ్యులకే తమలోనుండి యెన్నుకొనుటకు అనుమతినీయబడినది. అధ్యక్షులైన గుప్తగారి అంత్యోపన్యాసముచే సభ ముగిసినది. శ్రీ గడీల మల్లయ్యగారు కృతజ్ఞతా వందనములు చెప్పిరి.

ఎన్నుకొనబడిన సభ్యులు:

పిల్లోడి బసప్ప, ఆకుల చుక్కయ్య, తోట సదాశివుడు, మాడిశెట్టి రాచయ్య, తొగరుపల్లి మాణిక్యరెడ్డి, మచ్చ బక్కప్ప, హానీపుపటేలు, గొల్ల లింగమయ్య, చింత అంతయ్య, మంతూరు నర్సారెడ్డి, గడిండ్ల మల్లయ్య, బి, బాలయ్య, బచ్చు వేంకటేశ్వరగుప్త, యర్ర అనంతరాములు, తోట శివ భాగప్పగారలు,

తెగుళ్ళను తట్టుకోడంలో మొక్కలకు పాఠాలు

మాస్కో, డిసెం 13

తెగుళ్ళను జయించడానికి మొక్కలకు శిక్షణ ఇవ్వవచ్చును- సోవియట్ శాస్త్రజ్ఞులు ఈ విషయం తెలుసుకున్నారు.

సోవియట్ వృక్షశాస్త్రజ్ఞులు ఇటీవలచేసిన పరిశోధననుబట్టి, ముసుపు అనుకున్నట్లు తెగులు అనేది మొక్క అంతటికీ తగలదనీ ఏదో ఒక భాగానికే తగులుతుందనీ తెలిసింది. ఏదో ఒక భాగానికి పట్టిన తెగులువల్ల మొక్క వాయునిశ్వాసోచ్ఛ్వాసాలకీజలసేకరణ విసర్జనలకీ అంతరాయం ఏర్పడుతుంది. ఇటువంటి ముఖ్యప్రక్రియలకే ఆటంకం రావడంతో మొక్క చచ్చిపోతుంది. ఈ విషయం కనిపెట్టగానే సోవియట్ శాస్త్రజ్ఞులు మొక్కల రక్షణకి సరికొత్తపద్ధతి ఒకటి ఆలోచించారు. కొరుకుడు మొదలైనప్రమాదకరమైన తెగుళ్ళనుంచి మొక్కలను రక్షించడానికి మొక్కలలో కృత్రిమంగా రోగ నిరోధకశక్తిని కల్పించాలని నిశ్చయించుకున్నారు.

ఈ దిగువ ఉదాహరణనిబట్టి ఇది ఎలాచేస్తారో గ్రహించవచ్చు. ఒకానొక తెగులు ముఖ్యంగా వేళ్ళకే తగులుతుందని శాస్త్రజ్ఞులు నిరూపించారనుకుందాం. అప్పుడు వారు వేళ్ళు బాగా బలిసిన మొక్కల్ని కొన్నిఎంచుతారు. తెగులు, వేళ్ళకు తగులుందన్న మొక్కలలో ఈ వేళ్ళు బాగా బలిసిన మొక్కలని తరంతరవాతతరంగా సంకరంచేస్తూ పోయినట్లయితే క్రమంగా పుట్టుకువచ్చే మొక్కలకు ఆ తెగులు అంటకుండా పోతుంది. వాయునిశ్వాసోచ్ఛ్వాసాలూ మొదలైన ప్రక్రియలకు ఆటంకం కలిగించే జబ్బులను జయించడానికి మొక్కలలో ఈ విధంగా రోగనిరోధక శక్తిని కలిగించవచ్చు.

సోవియట్ వృక్షశాస్త్రజ్ఞులు చేస్తున్న ఈ కృషి ఎంతో ముఖ్యమైనది. త్వరలోనే విస్తారమైనా పంటల తెగుళ్ళని రూపుమాపి, పంటలు పెంచుకునే అవకాశం దీనివల్ల కలుగుతుంది. (టాస్)

హోటల్ పరిశ్రమ ప్రాధాన్యం

హోటళ్ళ మహాసభలో శ్రీ రాజబహద్దుర్ ప్రసంగం

బొంబాయి, డిసెం 11

బొంబాయిలో తాజమహల్ హోటల్‌లో డిసెంబర్ 7న జరిగిన ద్వితీయ అఖిలభారత హోటళ్ళ మహాసభ తుది సమావేశంలో కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖలో స్టేట్ మంత్రి శ్రీ రాజ్‌బహద్దుర్ ఇలా ప్రసంగించారు: "ప్రస్తుత సాంస్కృతిక, సాంఘిక, ఆర్థిక పరిస్థితులలో హోటల్ పరిశ్రమకు చాలా ప్రాముఖ్యంఉంది. రెండేళ్ళనాడు జెట్ విమానయుగం యింకా సుదూరంలో ఉందని అనుకుంటూ ఉండేవారం అటువంటిది ఆ యుగం అప్పుడేకన్నుమూసి కన్ను తెరచినంతలోవచ్చేసింది. హోటళ్ళకు సంబంధించిన సమస్యల పరిశీలనను వాయిదా వేయడానికి ఇక వీలు లేదు.

మనదేశంలో మంచి హోటళ్ళు ఉన్నమాట నిజమే. కాకపోతేయింకా అనేకంగా హోటళ్ళను స్థాపించవలసి ఉంది. వినోద యాత్రికులలో అధిక సంఖ్యాకులైన స్వల్పాదాయమధ్యమాదాయ వర్గాలవారికి అందుబాటులో ఉండే హోటళ్ళను మనం ముఖ్యంగా పెద్దఎత్తున ఏర్పాటు చేయవలసిఉంది. అలా అని మొదటి తరగతి హోటళ్ళను ప్రోత్సహించరాదనికాదు. మధ్యమాదాయ స్వల్పాదాయ వర్గాలవారికి అందుబాటులోఉండే హోటళ్ళ నిష్పత్తిని యింకా పెంచవలసిఉంది.

కొత్తగా సర్వీసులో ఒక జెట్ విమానాన్ని ప్రవేశపెట్టారంటే అదనంగా 100 పడకలు కలిగిన ఒక హోటలును ఏర్పాటు చేయడము అవసరము అవుతుందని కొందరు నిపుణులు అంచనా వేశారు. హోటళ్ళను సక్రమంగా నిర్వహించినట్లయితే తగుమాత్రంగా లాభాలు వచ్చి తీరుతాయనడంలో సందేహములేదు. హోటళ్లలో దిగేవారు ఏడాది పొడుగునా కావలసినంతమంది ఉంటారు. కొత్త హోటళ్ళ నిర్మాణానికి స్వదేశములోనే తగినంత పెట్టుబడి లభించగలదని నా అభిప్రాయం. స్టేట్ పైనాన్సు కార్పొరేషన్ల చట్టాన్నితగు విధంగా సవరించినట్లయితే, పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థద్వారాను, స్టేట్ పైనాన్సు కార్పొరేషన్ల ద్వారాను హోటలుపరిశ్రమదారులకు రుణాలను తగుమొత్తాలలో మంజూరు చేయడానికి అవకాశం ఏర్పడగలదు. ఇతర మార్గాలలో తేలిక షరతులపై ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి అవకాశం ఉన్నట్లయితే టూరిస్టు డిపార్టుమెంటువారురవాణా మంత్రిత్వశాఖవారు ఇందుకు సంబంధించిన ఏ పథకాన్ని అయినా సానుభూతితో పరిశీలించగలరు",

లేఖినావళి

హెచ్. యస్. సి. మెమోరాండములు

ఆర్యా!

హెచ్. యస్. సి. మార్కులమెమోరాండముల నేటివరకు ఆయా పాఠశాలలకు చేరక పోవడము ఆశ్చర్యముగా నున్నది. గతములో బోర్డువారే రుసుములు తీసికొని ఇచ్చుచుండెడివారు. పోయిన సంవత్సరము నుండి పరీక్ష రుసుముతో సహా మెమొరాండము రుసుము తీసికొని ఆయా ఉన్నత పాఠశాలలకుపంపడము జరుగుచున్నది.

పరీక్షా ఫలితములు వెలువడి 5 రోజులైనది. వెలువడిన డిశంబరు 6 వ తేదీనాటి పత్రికలలో 15 రోజులలో మెమోరాండములు పంపబడునని ప్రకటించినారు. అనగా 20 వ తేదికి రాగలవు. తీసికొనడము 23 లేదా 24 తేదీ వరకు జరుగవచ్చును. 1960 మార్చి పరీక్ష రుసుము ఈ నెల 21 తేదీలోగా చెల్లించాలి. 20 తేదీకి అందినప్పటికీ కృతార్థులు కాలేని విద్యార్థులు 21 తేదీ నాడు మరల పరీక్ష రుసుము కట్టడము అతి దుర్లభము కాగలదు. ఏయే విషయములలో (సబ్జక్టు) తగిన మార్కులు రాలేదో తెలిసికొనడము అవసరము. అంతేకాక కంపార్టుమెంటల్‌గా పరీక్ష నిచ్చేవారి స్థితి అధ్వాన్నము కాగలదు. జాప్యము చేయవలసిన అగత్యము తెలియదు. జాప్యము విధాయకమైన పరీక్ష రుసుము కట్టేతేది డిసెంబరు 31 వరకు పొడిగించాలి. లేనిచో వెంటనే మెమోరాండములు పంపబడినవని బోర్డువారు ప్రకటించి తీరాలి.

విద్యార్థుల డోలాయమాన స్థితిని తొలగించే విధముగా బోర్డువారు తగు విధముగా వర్తించ గలరని ఆశిస్తూన్నాను.

ఇట్లు
భవదీయ
పన్నాల సురేంద్రా రెడ్డి.

కావలయును

పోస్టల్ అండ్ రైల్వే టెలిగ్రాఫిస్టులుగను, సిగ్నలర్సుగను, అసిస్టెంటు స్టేషన్‌మాస్టర్లుగను, టెలిఫోన్ ఆపరేటర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను శిక్షణపొందే నిమిత్తం H. S. C. లేక S. S. L. C. ప్యాస్ లేక ఫెయిల్ అయిన విద్యార్థి, విద్యార్థినులు కావలెను. ఉద్యోగము చేయువారికి రాత్రులందు శిక్షణ ఇవ్వబడును. పూర్తి వివరములకు 0-30 N. P. స్టాంపులతో దరఖాస్తుచేయండి-

Principal
Bharat Technical
Trianing Institute (Regd)
Tilak Road, Hyderabad.

ఉత్తమ కథావస్తువు.
జెమినీ వారి
పైగామ్
హిందీ
జమ్‌ఖుద్ హైద్రాబాదు.
అజంతా సికింద్రాబాదు.
అశోక్- నిజామాబాద్
లిబర్టీ- నాందేడ్
విజయ- లాతూర్
(Bahar)

నేడే చూడండి!



విశ్వప్ ప్రొడక్షన్స్ వారి
పెళ్లిమీదపెళ్లి
నిర్మాత దర్శకుడు: బి. విఠల్ ఆచార్య
సంగీతం: రాజన్-నాగేంద్ర. రచన: జి. కృష్ణమూర్తి

సాగర్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥
మార్కండేయ - వరంగల్.
(Trupix) ఈస్టు ఇండియా విడుదల.

ప్రేక్షకులచే థియేటర్లు క్రిక్కిరిసిపోవుచున్నవి.
బసంత్ పిక్చర్స్ వారి
హనుమాన్ పాతాళ విజయం
(తెలుగు)

మాటలు-పాటలు: ... డైరెక్షన్ ... మ్యూజిక్ ...
శ్రీ శ్రీ. బాబూభాయి మిస్త్రీ. విజయభాస్కర్.
ప్రభాత్ హైద్రాబాద్. అలంకార్ సికింద్రాబాద్.
ఆటల సమయములు: 3-0-, 6-30 మరియు 9-30 గం॥
నేటినుండి: లక్ష్మి వరంగల్.

తెలంగాణా లోని ఇతర ముఖ్య కేంద్రములలో
విడుదలకై నిరీక్షించండి
బసంత్ పిక్చర్స్
చంద్రసేన (హింది)
విజయవంతముగా నడుచుచున్న కేంద్రములు:
గుల్జార్ టాకీస్- ఔరంగాబాద్.
త్వరలో: దీపక్ టాకీస్- లాతూర్.
మరియు మరట్వాడాలోని ముఖ్యకేంద్రములలో కూడా త్వరలో విడుదలకానున్నది.
బసంత్ పిక్చర్స్
చంద్రసేన (కన్నడ)
గుల్బర్గా, రాయ్‌చూర్ మరియు బిదర్ జిల్లా కేంద్రపు మీ అభిమాన థియేటర్లలో విడుదలకై ఎదురుచూడండి!
(Nima) చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

ప్రతి ఆట ప్రేక్షకులచే క్రిక్కిరిసి పోవుచున్నది.
చలనచిత్రరంగములో ఒక నూతనాధ్యాయమును సృష్టించిన గొప్ప చిత్రము.
CECIL B DEMILLE'S PRODUCTION OF
"THE TEN COMMAND MENTS"
* దిటెన్ కమాండ్‌మెంట్స్ *
టెక్నికలర్, విస్టావిజన్ ప్యారమౌంట్ పిక్చర్
నా॥ చార్లటన్ హెస్టన్, యల్ బ్రెన్నర్, అనిబాక్స్‌టర్, ఎడ్వర్డ్. జి. రాబిన్‌సన్, దిబ్రాపాజిట్ & జాన్ డెర్క్.
దర్శకత్వం- సిసిల్ బి. డిమిల్.
దీపక్ మహల్- హైద్రాబాద్, ఫోన్: 2697.
నేడు 3 ఆటలు: ఉ॥ 10-30, 5-00 & 9-15.
ఆదివారము మరియు సెలవు రోజులలో ఉ॥ 10-30 గం॥ ఆట.
ప్రవేశరుసుము: బాక్స్ రు. 3-50, రిజర్వు రు. 3-00, స్పెషల్ రు. 2-50,
మొదటి తరగతి రు. 1-30 & రెండవ తరగతి రు. 0-78 న. పై
స్త్రీలకు: మొదటి తరగతి రు. 1-80 & రెండవ తరగతి రు. 0-90 న. పై.
హెచ్చు తరగతులకు ఉదయం 11-0 నుండి 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్.
(Nima) కాంప్లిమెంటరీలు చెల్లనేరవు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

పబ్లిక్ వర్క్సుశాఖ కంట్రాక్టర్లవద్దనుండి మరియు ప్రసిద్ధమైన ఫర్ములనుండి యీ దిగువ పనులకు సీలు వేసిన టెండర్లు తీసుకొనబడును.

వ. నెం.	పని పేరు	కంట్రాక్టు మొత్తం ఉజ్జాయింపు	బయానా మొత్తం చాలాను రూపమున మాత్రమే	పని పూర్తిచేయు కాలము	టెండరు ఫారము ఖరీదు
					రూ. న. పై.
1.	హైద్రాబాద్ గోషామహల్ వద్ద 3 బ్లాకులు హెడ్ కానిస్టేబుల్స్ క్వార్టర్లు రెండంతస్తులవి ఒక్కొక్క బ్లాకులో 2 క్వార్టర్లు క్రింది భాగములోను, 2 క్వార్టర్లు మొదటి అంతస్తునందు కట్టుటకు. గ్రూపు (ఎ)	86,400/-	2160/-	6 నెలలు	10—26
2.	2 బ్లాకులు పోలీసు కానిస్టేబుల్సు క్వార్టర్లు రెండంతస్తులు. ఒక్కొక్క బ్లాకుకు 8 క్వార్టర్లు క్రింది భాగమున, 8 క్వార్టర్లు మొదటి అంతస్తునందు కట్టుటకు. గ్రూపు నెం. బి.	1,27000/-	2540/-	8 నెలలు	13—26
3.	డిటో డిటో గ్రూపు నెం. సి.	1,27000/-	2540/-	8 నెలలు	13—26

ది. 23-12-59 సా॥ 3-30 వరకు టెండర్లు యీ దిగువ సంతకముచేసిన అధికారిచే తీసుకొనబడును. అదే తేది సా॥ 4-00 గంటలకు టెండర్లు తెరువబడును. ది. 15-12-59 నుంచి 21-12-59 వరకు ఆఫీసు పనిచేయు వేళలయందు టెండరు ఫారములు, షెడ్యూలు స్పెసిఫికేషన్సుతో సహా ఉదాహరించిన ఖరీదుకు అమ్మబడును. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టుచూపగల కంట్రాక్టర్లుమాత్రమే టెండర్లువేయ నర్హులు. పై పనులు యం. డి. యస్. యస్. పద్ధతిని అనుసరించి జరుగవలెను. అగ్రిమెంటుబాండుపై సంతకముచేసిన తేదినుండి పై పనులు పైన ఉదాహరించిన కాలములోగా పూర్తిచేయవలయును.

టి. వీరనాథ్ రాయ్,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్సు సర్కిల్, హైద్రాబాద్-ద.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

పోలీసు వాహనింగ్ స్కీము, బ్యాండ్ లైన్ వద్ద 3వ ఫేజ్ నిర్మాణానికి ప్రకటించిన టెండర్ నోటీసు రద్దు చేయబడినది.

టి. వీర్నాథరాయి
సూపరింటెండింగ్ ఇంజినీర్.
పి.డబ్ల్యు.డి. హెడ్ క్వార్టర్సు సర్కిల్,
హైద్రాబాద్, ఎ. పి.

4 వ మహత్తర వారము

సంపన్నుల ఇంటిలో చాకిరిచేస్తూ తన రూప గుణ సంపత్తితో ఒక యువకవి హృదయాన్ని ఇట్టే హరించి, అతనిని పెండ్లాడి, ఎంతో కాలం మధురమైన దాంపత్య సుఖానికి నోచుకోక, విధి వైపరీత్యంచేత భర్తకు, విడ్డకు దూరమై అష్టకష్టాలను అనుభవించిన ఒక అభాగ్యవతి కరుణామయ గాథ.

ఎమ్. ఎ. వి. పిక్చర్స్ వారి:

* ఆలుమగలు *

(తెలుగు)



తా॥ జగ్గయ్య, జానకి, గిరిజ, రమణారెడ్డి.

స్వాతంత్ర్య పోరాటములో ఆంగ్లేయులకు సింహస్వప్నమైన ఆంధ్రవీరుడు కీ॥శే॥ అల్లూరి సీతారామరాజుగాథ ప్రథమ పర్యాయము తెరపైకి తేబడినది.

దర్శకత్వం: కృష్ణారావు. సంగీతం: కె. వి. మహాదేవన్. మాటలు, పాటలు: ఆత్రేయ.

కమల్ హైదరాబాద్ — చిత్రా సికింద్రాబాద్ — రామా వరంగల్

ఆటలు: 2-30, 6-0 మరియు 9-30 గం॥

(Trupix) —ప్రభాత్ పిక్చర్స్ విడుదల.

పోయిన యౌవనము

మరియు ఆరోగ్యమును సంపాదించి మళ్ళీ తమ జీవితానంద మును యోగ్యతను సంపాదించుకొనుటకు నేడే సుప్రసిద్ధ డాక్టరు చౌహాన్ గారితో వెంటనే సంప్రదించండి. డాక్టర్ గారు తమ 40 సంవత్సరాల దివ్యానుభవముతో నిరాశచెందిన వేలకొలది యువకులకు జీవించడానికి ఇచ్చును,ఉత్సాహాన్ని కలుగజేశారు. ఈ సువర్ణావకాశమువల్ల లాభముపొందండి. స్త్రీ పురుషులకు ఉన్న గుప్త వ్యాధులను గూడా నమ్మకంగా బాగుచేశారు.

సంప్రదింపులకు సమయాలు: ఉ॥ 8 గం॥ నుంచి రాత్రి 8 వరకు

కుల్దీప్ మెడికల్ హాల్,
నాంపల్లిచమన్, పబ్లిక్ గార్డెన్ రోడ్
హైద్రాబాదు.

7 వ సంయుక్త వారం!

శ్రీ సారథి స్టూడియోస్ వారి

భాగ్యదేవత

(సారథిస్టుడియో హైద్రాబాద్‌లో తయారుచేయబడినది)

దర్శకుడు:- తాపీచాణక్య.

ప్యారడైజ్
(ఏర్ కండిషన్డు) సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30. గం॥

శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్
వరంగల్.
నవయుగ విడుదల.
(Trupix)

రాకపోకలు

పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ కె. వి నరసింగరావు డిసెంబరు 14వ తేదీ సాయింత్రం బయలుదేరి సంగారెడ్డి వెళ్ళి అచ్చటినుంచి ముషారఫ్ ఫుల్ వెడతారు అదేరోజు రాత్రి హైద్రాబాదుకు తిరిగి వస్తారు. ఆయన తిరిగి డిసెంబరు 15వతేదీమధ్యాహ్నం బయలుదేరి ఖమ్మంమెట్టు, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం, మధిరలకు వెళ్ళి 17వ తేదీ ఉదయం రాజధానికి తిరిగి వస్తారు.

మళ్ళీ 19వ తేదీ రాత్రి బయలుదేరి కాకినాడ వెళ్ళి అచ్చటినుంచి గొల్లపాలెం వెడతారు. 21వతేదీ ఉదయం నగరానికి చేరుతారు

శ్రీ నరసింగరావు తిరిగి డిసెంబరు 29వ తేదీ రాత్రి బయలుదేరి గూడూరు వెళ్ళి అచ్చటి నుంచి తిరుమలైకి వెడతారు. పిమ్మట చిత్తూరు జిల్లాలోని బుగ్గగ్రామం వెళ్ళి బుగ్గ ఆనకట్టకు పునాది వేస్తారు. డిసెంబరు 27వతేదీ ఉదయం హైద్రాబాదుకు తిరిగివస్తారు

ధర్మాదాయాలు, పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ అనగాని భగవంతరావు డిసెంబర్ 13 వ తేదీ మధ్యాహ్నము బయలుదేరి ఖమ్మంవెళ్ళి అదేరోజు రాత్రి తిరిగివస్తారు.

... ...

విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుదక్షిణభాషాపుస్తక సంస్థ ఉత్సవానికి అధ్యక్షతవహించడానికి డిసెంబరు 19వ తేదీ మధ్యాహ్నం బయలుదేరి మదరాసు వెడతారు. 20 వ తేదీ మధ్యాహ్నం హైదరాబాదుకు తిరిగి వస్తారు.

... ...

పశోంశాఖామంత్రి శ్రీ నుందుముల నరసింగరావు డిసెంబరు 13 వ తేదీ రాత్రి బయలుదేరి అనంతపుంముు వెడతారు. కల్యాణదుర్గం, రాయదుర్గము, శ్రీధరగట్టలకు కూడా వెళ్ళి 15వ తేదీ సాయంత్రం గుంటకల్ చేరుకొని ఒక గంట తరువాత అచ్చటినుంచి నగరానికి రైలులో బయలుదేరుతారు.

నగరవార్తలు

శ్రీ మాణిక్యప్రభు జయంత్యుత్సవం

సికింద్రాబాద్ నల్లగుట్ట బారింపటాలంలో శ్రీ మాణిక్యప్రభు జయంత్యుత్సవము గత గురువారంనుండి జరుగుచున్నది సోమవారం 14-12-59 వరకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, మహాపూజలు, భజన, హరికథ జరుగును.

రాకపోకలకై రోడ్డు మూసివేత

సిమెంటు రోడ్డు నిర్మింపబడుతుంది కాబట్టి పామ్‌రోడ్డు (బేగంపేట విమానాశ్రయంరోడ్డు)పై "అస్ట్రిడన్" వద్ద నుండి విమానాశ్రయంవరకు 14 వ తేదీనుంచి మళ్ళీ ప్రకటన చేయబడే వరకూ రాకపోకలకు అనుమతి ఇవ్వబడదు.

కాబట్టి దిగువ పేర్కొనబడిన మార్గాలద్వారా రాకపోకలు జరుపవలసి ఉంటుంది:

1. హైద్రాబాదువైపునుంచి విమానాశ్రయానికి వెళ్ళేవారు సంజాగుట్ట-అమీర్‌పేట మార్గంద్వారా.

2 సికింద్రాబాదువైపునుంచి విమానాశ్రయానికి వెళ్ళేవారు "అస్ట్రిడన్" వద్ద మళ్ళకుండా ఇంకొంచెంపైకి బోయిన్‌పల్లి పోలీసుస్టేషన్ వరకూ పోయి అచ్చటినుంచి ఎడమవైపుకి తిరిగి పోవలెను.

స్థానికవార్తలు

కాచిగూడా లోని తులజాభవన్‌లో ఈనెల 15వ తేదీవరకు ఉదయము 8 గంటలనుండి సాయంత్రము 6 నుండి వేదములు మరియు అందలి వేదాంతాన్ని గూర్చి సంకేశ్వరమఠపు శ్రీ శంకరాచార్యులు సమర్థ రామదాస్ స్వామి పరంపరలోని వారగు శ్రీధరస్వామి గారలు ప్రసంగిస్తారు.

... ...

హైద్రాబాదు ధియసాఫికల్ సొసయిటీ హాలులో సొసయిటీ 3 వ ఆదర్శాన్ని గురించి 13 వ తేదీ ఆదివారం సాయంత్రము 6 గంటలకు తెలుగు ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎ. రామారావు ప్రసంగిస్తారు.

... ...

సికింద్రాబాద్ మారెడ్‌పల్లిలోని ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలయొక్క తుది సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు మరియు వార్షిక దినం 19వ తేదీ సాయంత్రం 4 గం. పాఠశాల ఆవరణలో జరుగుతుంది. శ్రీ ఇ. శంకరశాస్త్రి మ్యూజిక్ ప్రొడ్యూసర్ ఎ. ఐ. ఆర్. మద్రాస్ అధ్యక్షత వహిస్తారు.

తుపాకి కాల్పువల్ల ఒకనికి గాయం

హైద్రాబాద్, డిసెం 12

తన ప్రాణానికి అపాయం సంభవిస్తుందని భావించి దోమలదిన్నె కరణం వి. కె. వెంకోబరావు దాదాపు 60 మందిగలజనసమూహంపై కాల్పుల జరుపడంవల్ల ఒకరికి గుండు దెబ్బతగిలినది. ఈ సంఘటన ఈనెల 5వ తేదీవ వీరలదిన్నె గ్రామంలో జరిగింది. వీరలదిన్నెలో గల ఈతని ఇంటిపైకి హత్యచేసే ఉద్దేశంతో నారాయణరెడ్డి మరో 54 మంది ఆయుధాలు ధరించి వచ్చారట. వెంకోబరావు కాల్చిన తుపాకివల్ల తలారియప్ప అను నాథనికి గాయం తగిలింది. ఈ సంఘటనగూర్చి పోలీసులు విచారణ చేస్తున్నారు.

సాంఘిక సేవా కార్యకర్తలసభ

హైద్రాబాద్, డిసెం 12

ఈనెల 27 నుండి 31వరకు అఖిలభారత సాంఘిక కార్యకర్తల సభ హైద్రాబాద్‌లో జరుప బడుచున్నది. దీనిలో దేశపు వివిధ భాగాల నుండి సాంఘిక సేవాసంస్థల ప్రతినిధులు పాల్గొనగలరని ఆశింప బడుచున్నది.

ఊరేగింపులపై నిషేధం

హైద్రాబాద్, డిసెం 12

హైదరాబాదులో పబ్లిక్ గార్డెన్స్‌లోని రాష్ట్ర శాసన సభా భవనానికి చుట్టూరా అరమైలు దూరంలో సమావేశంకాకూడదనీ, ఊరేగింపు జరుపకూడదనీ పోలీసు కమిషనర్ నిర్దేశించారు.

ఈ ప్రకటన డిసెంబరు 14 వ తేదీ ఉదయం 6 గంటల నుంచి డిసెంబరు 19 అర్ధరాత్రి వరకు అమలులో ఉంటుంది.

దలైలామాచే అజంతా గుహల సందర్శన

బొరంగాబాద్, డిసెం 12

ప్రపంచ ప్రఖ్యాతమైన అజంతా గుహల దలైలామా నిన్న రెండవ మారు దర్శించి బౌద్ధ స్థూపాలముందు ప్రార్థనల జరిపారు.

ప్రస్తుతం భారతదేశంలోని బౌద్ధ క్షేత్రాల దర్శిస్తున్న దలైలామా సాంచినుండి రైలులో జల్‌గామ్ వచ్చారు. తన పరివారంతోఫర్దాపూర్ గెస్టుహౌస్‌కువెళ్ళి అక్కడ కొద్దిసేపు విశ్రమించిన తర్వాత అజంతా గుహల దర్శనార్థం వెళ్ళారు.

శ్రీ లంక ఫ్రీడం పార్టీ

సి. పి. డిసిల్వా ఎన్నిక

కొలంబో, డిసెం 12

సిలోన్ ప్రభుత్వ భూములు వ్యవసాయ శాఖ మంత్రి సి. పి. డి సిల్వా శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికయినారు. ఈ అధ్యక్షస్థానానికి శ్రీమతి భండారు నాయకే అంగీకరించనందున ఈతని ఎన్నిక అనివార్యమైనది.

విశ్వభారతి స్నాతకోత్సవం

ఈనెల 24 న నెహ్రూ అధ్యక్షతన

శాంతినికేతన్, డిసెం 12

డిసెంబర్ 24 వ తేదీన యిక్కడ జరిగే విశ్వభారతి విశ్వ విద్యాలయ వార్షిక స్నాతకోత్సవానికి ప్రధాని నెహ్రూ అధ్యక్షత వహించగలరు-

నెహ్రూ ఇక్కడికి 23 వ తేదీన వస్తారు. విశ్వభారతి సంసద్ కోర్టు ఏడవ వార్షిక సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. విశ్వభారతి సంఘ సర్వసభ్య సమావేశానికి గూడా అధ్యక్షత వహించగలరు.

దక్షిణాఫ్రికా నూతన గవర్నర్ జనరల్

లండన్, డిసెం 12

దక్షిణాఫ్రికా నూతన గవర్నర్ జనరల్‌గా నియమింపబడినట్టి చార్లెస్ ఆర్. స్వార్ట్ నిన్న సాంప్రదాయక పూర్వకంగా ఎలిజబత్ రాణి చేతిని ముద్దాడాడు - రాణి తర్వాత స్వార్టుకు విందు చేసినది.

ఖమ్మంజిల్లా పరిషత్తు అధ్యక్షులు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులకు సన్మానం

ఖమ్మం, డిసెం 12

ఖమ్మంజిల్లా పరిషత్తు అధ్యక్షులు జలగం వెంగళరావు,జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శీలం సిద్దారెడ్డి గౌరవార్థం ఖమ్మం బార్ కౌన్సిల్ తేనీటి విందును ఏర్పాటు చేసినది. దీనిలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రామ్‌కిషన్‌రావు ప్లీడర్ కె. వి.సుబ్బారావు, కె. వి. కృష్ణమూర్తి, పర్సా శ్రీనివాసరావు తదితరును మాట్లాడినారు. ఖమ్మం రోటరీక్లబ్ పదానపీఠికి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎన్. వి. సీతారామరావు టిపార్టీ చేశారు.

పూర్వాచార సంప్రదాయములు-సాంఘిక ఉపద్రవముల ఎదుర్కొనిన ఒక యువతి గాథ.

ఆలిండియా పిక్చర్స్

జవానికిహవ

తా॥ వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, పూర్ణిమ, హెలన్, రాజ్‌మెహర్, అమర్ మరియు జానీవాకర్.

దర్శకత్వం: ఎమ్. సాదిఖ్. సంగీతం: రవి.

త్వరలో మీఅభిమాన థియేటర్‌లకు రానున్నది

(Trupix) విజయ విడుదల

13 వ వారము

1959 సంవత్సరమునకు అత్యుత్తమ వినోదరస చిత్రము.

ఈగల్ ఫిలిమ్స్

* ఉజాల *

తా॥ షమ్మీకపూర్, మాలాసిన్హా, రాజ్‌కుమార్.

సంగీతం: శంకర్ జైకిషన్.

రాయల్- హైద్రాబాదు.

ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30 గం॥

మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్తవారము

చలనచిత్రరంగమున ప్రేక్షకులచే అభిమానించబడిన మేటినటి: మీనాకుమారి

పి. ఎన్. లరొయ్య సమర్పించు:

జాగీర్

తా:- ప్రేమ్‌నాథ్, ఉల్లాస్, కుల్దీప్ కౌర్, మహమూద్.

ఒకేపర్యాయం:

అశోక్ హైద్రాబాద్. — మనోహర్ సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

మరియు

స్యామదన్ - గుల్బర్గా.

(Trupix) శ్రీరామ్‌పిక్చర్స్ విడుదల.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

నెం	పని పేరు	కంట్రాక్టు మొత్తము ఉజ్జాయింపు	బయానా మొత్తం చాలాను రూపమున మాత్రమే	పనిపూర్తి చేయు కాలము	టెండరు ఫారం ఖరీదు
1.	హైద్రాబాదు నగరము సైఫాబాదులో సాధతు భవనమువద్ద రెండస్థుల 5 హెడ్ కానిస్టేబుల్సు క్వార్టర్లు మరియు ఒక బ్లాకు 16 క్వార్టర్లు 8 క్వార్టర్లు మొదటి అంతస్తునందు 8 క్వార్టర్లు క్రింది భాగమున కట్టుటకు.	2,06,000/-	5150/-	10 నెలలు	13.26
2.	హైద్రాబాదు, మీరు చేనువద్ద పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్లకు క్వార్టర్లు ఒక బ్లాకు క్వార్టర్లు రెండంతస్తులవి, మొదటి అంతస్తునందు 2 క్వారర్లు, క్రింది భాగమున రెండు క్వార్టర్లు మరియు 3 బ్లాకులు హెడ్ కానిస్టేబులు క్వార్టర్లు, ఒక్కొక్క బ్లాకు 4 క్వార్టర్లు క్రింది భాగమున 4 కార్టర్లు మొదటి అంతస్తునందు కట్టుటకు.	2,17,500/-	5440/-	10 నెలలు	13.26
3.	ఒక బ్లాకు పోలీసు హెడ్‌కానిస్టేబుల్సు క్వార్టర్లు రెండస్తులవి, మొత్తం 4 క్వార్టర్లు, 2 క్వార్టర్లు క్రింది భాగములోను, 2క్వార్టర్లు మొదటి అంతస్తులోను, మరియు 2 బ్లాకులలో 20 పోలీసు కానిస్టేబుల్సు క్వార్టర్లు క్రింది భాగము, మొదటి అంతస్తునందు కట్టుటకు.	1,06,300/-	2660/-	10 నెలలు	13-26

ది॥ 22-12-59 సా॥ 3 గంటల వరకు ఈ దిగువ సంతకం చేసిన అధికారిచే టెండర్లు తీసుకొనబడును. అదే తేదీ సా॥ 4 గంటలకు టెండర్లు తెరువబడును. ఆఫీసు పనిచేయు వేళలయందు టెండరు ఫారములు, షెడ్యూలు రేట్లు స్పెసిఫికేషన్సుతోసహా పైన ఉదాహరించిన ఖరీదుకు అమ్మబడును. ఇన్‌కంటాక్సు సర్టిఫికెట్టు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే టెండర్లు పంప నర్హులు. పైపనులు యం. డి. యస్. యస్. పద్ధతిని అనుసరించి జరుగవలెను. అగ్రిమెంటు బాండుపై సంతకం చేసిన తేదీనుంచి పైపనులు పైన ఉదాహరించిన కాలములోపుగా పూర్తి చేయవలయును.

టి. వీరనాథ్‌రాయి.
సూపరింటెండింగు యింజనీర్, పి. డబ్ల్యు. డి. హెడ్‌క్వార్టర్సు సర్కిల్ హైద్రాబాద్-వ.

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

వేలంప్రకటన

సూపరింటెండెంట్, డైరీనేజి డిస్పోజల్ వర్క్సు, అంబర్‌పేట వద్ద 18-12-1959 శుక్రవారం సా॥ 3-0 గం. కు టాంకుల నుండి తీయబడిన నీటిపై తేలెడు చెత్త మరియు బురద మున్నగు వాటిని బహిరంగ వేలములో అమ్మబడును.

వేలంయొక్క వివరములు మరియు నిబంధనలు సూపరింటెండెంట్, డిస్పోజల్ వర్క్సు, అంబర్‌పేట వద్ద మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డైరీనేజి డివిజన్, హైద్రాబాద్, మున్సిపల్ కార్పొరేషన్ వద్ద లభించును.

సి. ఎస్, శాస్త్రి, ఐ. ఎ. ఎస్.
కమిషన్, హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

గమనిక

గత సమావేశంలో విడిచి పుచ్చిన అంశాలను గురించి ఆలోచించుటకు గాను సికింద్రాబాదు నగర పాలిక వాయిదా సమావేశము 14 డిసెంబర్ 1959 సోమవారం సాయంకాలం గం॥ 4-00 లకు కార్పొరేషన్ హాలులో జరుగును.

కాబట్టి తాము సమావేశమున కుపస్థితులగుటకు వీలుచేసుకొన ప్రార్థితులు.

(సం.) ఆర్. గోపాలకృష్ణయ్య
కార్యదర్శి.

Edited Printed and Published by N. Narotham Réddy M. A for the Golkonda Publications Ltd at the Golkonda Patrikaprinting Press Hyderabad (A. P.)

విక్రమ్ ప్రొడక్షన్స్

* మహిషాసురమర్దని *

(తెలుగు)



దర్శకత్వం: బి. ఎస్. రంగా.

తా॥ జానకి, సంధ్య, సూర్యకళ, కుచలకుమారి, రాజనాల, నాగయ్య, రాజకుమార్, ఉదయకుమార్.

తదుపరిమార్పు:

దిల్‌షాద్ హైద్రాబాదు. — ప్యారడైజ్ (ఏర్ కండిషన్డు) సికింద్రాబాదు. — రామా వరంగల్.

నవయుగ విడుదల.

Nima.

ఒక మహానగరములో యిద్దరు నవయువకుల సాహసకృత్యములచూపు ఉత్తమగాథ.

వై. టి. యు. బారియా ఫిలిమ్సు:

ఓ తెరా క్యాకహన

తా: చిత్రా, మహమద్, భగవాన్. హెలెన్.

దర్శకత్వం: కె. పాత్వేజ్. సంగీతం; కళ్యాణ్‌జీవీర్‌జి.

తరుపరిమార్పు:

రాయల్ హైద్రాబాద్, — క్రిష్ణా హైద్రాబాద్. — ??? సికింద్రాబాద్.

(Trupix) మహేశ్వరీ పిక్చర్స్ విడుదల.